సాక్షి 24|7
యాదాద్రి భువనగిరి
గురువారం 31-8-2017

'ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అసం పూర్తిగా ఉన్న నిమ్మ, దొండ, బత్తాయి మార్కెట్ల నిర్మాణాన్ని 45 రోజుల్లో పూర్తి చేయాలి.. లేకుంటే చర్యలు తప్పవు.' ఈనెల 22న రాజధానిలో మార్కెట్ల నిర్మాణ పరిస్థితిపై సంబంధిత రాష్ట్ర స్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి హరీశ్‌రావు హెచ్చరిక. **మంత్రి ఆదేశాలు ఎంతవరకు అమలవుతాయన్నది వేచి చూడాలి.**


బత్తాయి మార్కెట్ నిర్మాణం కోసం తీసిన గుంతలు



చెరువుల్లో నీరేదీ?

చేప పిల్లల పంపిణీకి ఏర్పాట్లు

చెరువుల్లో చేప పిల్లలను వదిలేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ మరో వైపు నీటి కొరత ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం మూడో వంతు నీరున్న చెరువుల్లోనే చేప పిల్లలను వదలాలని నిర్ణయించినప్పటికీ.. వర్షాలు కురువకపోతే వాటి పరిస్థితి ఏమిటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 11.36కోట్ల చేప పిల్లలను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రణాళికలు రూపొందిస్తున్నారు.



- వర్షాలు కురువకపోతే చెరువులు, కుంటలు వట్టిపోయే ప్రమాదం
- తొలుత మూడో వంతు నీరున్న చెరువుల్లోనే వదులుతామంటున్న అధికారులు
- నీటి పారుదల శాఖ నుంచి వివరాల సేకరణ
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 11.36 కోట్ల చేప పిల్లల పంపిణీ లక్ష్యం
- మత్స్య సంఘాలు లేని గ్రామాల్లో పంచాయ తీలకు బాధ్యతలు

సాక్షి, యాదాద్రి :

రెండో విడతలో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సెప్టెంబర్ నెలలో చేప పిల్లల పెంపకానికి మత్స్య శాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు మార్గదర్శకాలను రూపొందించింది. గత సీజన్‌లో ఎదురైన ఇబ్బందులను అధిగమించి చేప పిల్లల పెంపకం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఉమ్మడి జిల్లాలో ఇలా..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 4,652 చెరువుల్లో ఈసారి 11.36 కోట్ల చేప పిల్లలను పెంచాలని అధికారులు లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా ఐబీ, పంచాయతీరాజ్ చెరువులు, కుంటల్లోకి చేప పిల్లలను వదలనున్నారు. మత్స్యకార్మిక సంఘాల పరిధిలో లేని

- మిగతా 2లో ▶



నీరు లేక వెలవెలబోతున్న భువనగిరి చెరువు

3 మార్కెట్లు.. 45 రోజులు

- బత్తాయి, నిమ్మ, దొండ మార్కెట్లు నిర్మించాలి
- సంబంధిత అధికారులకు మంత్రి హరీశ్‌రావు డెడ్‌లైన్
- ఆదేశాల ప్రకారం అక్టోబర్ 6లోగా పూర్తి చేయాలి
- మార్కెట్లు లేక నిండా మునిగిన దొండ, నిమ్మ రైతులు
- ఇప్పుడు సీజన్ కావడంతో బత్తాయి రైతుల అవస్థలు
- మంత్రి ఆదేశించినా గడువులోపు పూర్తయ్యేనా?

ప్రస్తుత పరిస్థితి ఇదీ..

బత్తాయి మార్కెట్ ఇలా..

ఈ ఏడాది మే 16న మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్ రావు నల్లగొండ సమీపం లోని గంధంవారిగూడెం(ఎస్ఎల్‌బీసీ సాగర్‌రోడ్డు)లో మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం పునాదులు తీసి పిల్లర్లు వేసే వరకు పనులు వచ్చాయి.

నిమ్మ మార్కెట్ ఇలా..

నల్లగొండ జిల్లా నకిరేకల్‌కు తొలి నిమ్మ మార్కెట్‌ను ప్రభుత్వం మంజూరు చేసింది. మార్కెట్ నిర్మాణానికి రూ.3.7 కోట్లను ప్రభుత్వం ఇచ్చింది. గత ఏడాది అక్టోబర్ 24న ఈ పనులకు శంకుస్థాపన జరిగితే ఇప్పుడు పనులు మొదలయ్యాయి.

దొండ మార్కెట్ ఇలా..

నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలం కోనమేకల వారిగూడెం స్టేజీ వద్ద దొండ మార్కెట్‌కు స్థలాన్ని ఎంపిక చేశారు. పనులు ఈ మధ్యే ప్రారంభమయ్యా యి. ఈ సీజన్‌లో అందుబాటులోకి వచ్చే అవకాశం లేదు.

సాక్షిప్రతినిధి, నల్లగొండ : బత్తాయి..నిమ్మ..దొండ మార్కెట్ల నిర్మాణం.. ఎప్పుడు పూర్తవుతుందోనని రైతులు ఎదురుచూస్తున్నారు. కొన్నేళ్ల నిరీక్షణకు ఊరటనిస్తూ ప్రభుత్వం మార్కెట్లనైతే మంజూరు చేసింది. కానీ నిర్మాణాలు మాత్రం ముందుకు సాగడం లేదు. స్థానికంగా మార్కెట్లు లేక ఈ

- మిగతా 2లో ▶

పాడి పరిశ్రమ బలోపేతానికి కృషి

- రైతన్నకు అండగా నిలుస్తున్న సీఎం కేసీఆర్
- పాడి రైతును ఆదుకోవడానికే ఇన్సూరెన్స్ పథకం
- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి



సంకరజాతి పశువుల ప్రదర్శనను తిలకిస్తున్న విప్

వ్యవసాయ రంగంతో పాటు పాడి పరిశ్రమను మరింత బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. పాడి పశువులకు ఇన్సూరెన్స్ పథకాన్ని యాదగిరిగుట్ట మండలం కాచారం పరిధిలోని ధర్మారెడ్డి గూడెంలో బుధవారం ప్రారంభించి మాట్లాడారు.

-యాదగిరిగుట్ట (ఆలేరు) - వివరాలు 10లో

ఎరువుల దుకాణాల్లో ఈ-పాస్



అక్రమాలకు చెక్ పెట్టేందుకు నూతన విధానం

ఎరువుల విక్రయాలు పక్కాగా జరిగేందుకు, రాయితీ విత్తనాలు పక్కదారి పట్టకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం నూతన విధానం అమల్లోకి తీసుకురానుంది. ఎరువుల దుకాణాల్లో ఆన్‌లైన్ ద్వారా అమ్మకాలు సాగించి అక్రమాలకు చెక్ పెట్టేందుకు ఈ-పాస్ విధానం ప్రవేశపెట్టింది. నూతన విధానం గురువారం నుంచి అమల్లోకి రానుంది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఇప్పటి వరకు పీఓసీ మిషన్లు రాకపోవడంతో జిల్లాలో ఈ-పాస్ విధానం జాప్యమయ్యేలా ఉంది.

-యాదగిరిగుట్ట (ఆలేరు) - 16లో

సిద్ధమవుతున్న ఆళ్వార్ల మందిరాలు

- వివరాలు 8,9లో

అరకపట్టిన కర్షకులకే..

- రైతు సమన్వయ కమిటీలో ప్రాతినిధ్యం
- జనవరి 1నుంచి ప్రతి ఇంటికీ తాగు నీరు
- మంత్రి జగదీశ్‌రెడ్డి



సూర్యాపేటలో జరిగిన ఉమ్మడి జిల్లాల సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి

పట్టా భూమి కలిగి సొంతంగా వ్యవసాయం చేస్తున్న కర్షకులకే గ్రామ రైతు సమన్వయ కమిటీలో ప్రాతినిధ్యం కల్పించనున్నట్లు రాష్ట్ర విద్యుత్, ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. రైతు సమన్వయ కమిటీల ఏర్పాటు, మిషన్ భగీరథ పనుల ప్రగతిపై బుధవారం సూర్యాపేట కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు సురేంద్రమోహన్, గౌరవ్‌ఉప్పల్, అనితారామచంద్రన్, జేసీలు, వ్యవసాయశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్‌భగీరథ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన గడువులోగా మిషన్‌భగీరథ పనులు పూర్తి చేసి వచ్చే ఏడాది జనవరి 1నుంచి ప్రతి ఇంటికీ నల్లా ద్వారా నీరు అందించాలని పేర్కొన్నారు.

- దురాజ్‌పల్లి(సూర్యాపేట) -10లో

3 మార్కెట్లు.. 45 రోజులు

▶ మొదటి పేజీ తరువాయి

సీజన్‌లో నిమ్మ, దొండ రైతులు నిండా మునిగారు. ప్రస్తుతం బత్తాయి సీజన్ ప్రారంభమైంది. మార్కెట్ లేకపోవడంతో రైతులు గిట్టుబాటు ధర రాక దళారుల చేతిలో దగాపడుతున్నారు. ఇటీవల మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు ఈ మార్కెట్లను 45 రోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు డెడ్‌లైన్ పెట్టారు. బత్తాయి ప్రస్తుతం సీజన్‌కావడంతో ఈ రైతులు త్వరగా మార్కెట్ నిర్మాణం పూర్తిచేస్తే గిట్టుబాటు ధర వస్తుందని, లేకపోతే దళారులు అడిగిన కాడికి ఇవ్వాల్సివస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బత్తాయి మార్కెట్‌కు పునాదులు..

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 75,739 హెక్టార్లలో (1,89,347 ఎకరాల్లో) బత్తాయి సాగు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోనే నల్లగొండతోపాటు అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో బత్తాయి ఎక్కువగా సాగయ్యేది. కోత కోసిన బత్తాయిని కొనుగోలు చేసేందుకు హైదరాబాద్‌లోని గడ్డి అన్నారం మార్కెట్ ఒక్కటే ఉంది. ప్రస్తుతం సీజన్ ప్రారంభం కావడంతో వ్యాపారులు తోటల వద్దకు వెళ్లి బత్తాయిని కొనుగోలు చేస్తూ.. గడ్డి అన్నారం మార్కెట్‌కు తరలిస్తున్నారు. ప్రస్తుతం టన్నుకు రూ.10 వేల వరకే ధర పెడుతున్నారు. గత ఏడాది ఇదే సీజన్‌లో టన్ను రూ.17 వేల నుంచి రూ.30 వేలు పలికింది. ఎప్పటినుంచో నల్లగొండలో బత్తాయి మార్కెట్‌ను నిర్మిస్తే గిట్టుబాటు ధర అందుతుందని రైతులు ఆందోళన చేస్తున్నారు. ఈ ఏడాది మే 16న మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు నల్లగొండ



జరుగుతున్న బత్తాయి మార్కెట్ పనులు

సమీపంలోని గంధవారిగూడెం(ఎస్‌ఎల్‌బీసీ సాగర్ రోడ్డు)లో మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.1.50 కోట్లతో చేపట్టే ఈ మార్కెట్ నిర్మాణం త్వరలోనే అందుబాటులోకి వస్తుందని అప్పట్లో ప్రకటించారు. మంత్రి ఆదేశాలతో మార్కెట్ నిర్మాణంలో కొంత కదలిక వచ్చింది. ప్రస్తుతం పునాదులు తీసి పిల్లర్లు వేసే వరకు పనులు వచ్చాయి. శంకుస్థాపన నుంచి పనులు ప్రారంభిస్తే ఇప్పటికే పూర్తయ్యేవని, ఈసీజన్‌లో ధర వచ్చేదని రైతులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.

నిమ్మ మార్కెట్‌దీ అదే పరిస్థితి..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారు 40వేల ఎకారాల్లో నిమ్మతోటలు సాగువుతున్నాయి. ఏటా 2.50 లక్షల టన్నుల దిగుబడి వస్తోంది. సీజన్‌లో రూ.300 కోట్లకు పైగా వ్యాపారం జరుగుతుంది. వాతావరణ పరిస్థితులు అనుకూలించి ఈసారి దిగుబడి కూడా ఎక్కువ రావడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఎకరానికి సగటున 200 బస్తాలకు పైగా దిగుబడి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. కానీ ధర లేకపోవడంతో వారి ఆనందం ఆవిరైంది. నిమ్మ రైతుల వెతలను చూసి రాష్ట్రంలోనే నకిరేకల్‌కు తొలి నిమ్మ మార్కెట్‌ను ప్రభుత్వం మంజూరు చేసింది. మార్కెట్ నిర్మాణానికి రూ.3.7 కోట్లను ఇచ్చింది. గత ఏడాది అక్టోబర్ 24న ఈ పనులకు శంకస్థాపన జరిగితే ఇప్పుడు పనులు మొదలయ్యాయి. సీజన్ నాటికి పనులు పూర్తయితే రైతులకు గిట్టుబాటు ధర అందేది. ప్రస్తుతం ఈ మార్కెట్ పనులు కూడా మొదలుపెట్టారు.

మార్కెట్ లేక దొండ రైతులకు తీవ్ర నష్టం..

ఈ సీజన్‌లో కేజీ దొండను వ్యాపారులు కేవలం రూ.2కే కొనుగోలు చేశారు. దొండ తెంపితే కూలి కూడా గిట్టుబాటు కావడం లేదని, పైగా ఖర్చులన్నీ మీద పడుతున్నాయని రైతులు దొండను తోటల మీదే వదిలేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3 వేల ఎకరాల్లో 1,400 మంది రైతులు దొండ సాగు చేశారు. ఒకప్పుడు జిల్లాలో కొద్ది మొత్తంలో ఉన్న ఈ పంట సాగు ఈ మూడేళ్లలో పెరిగింది. సీజన్ ముందు పంట తక్కువగా వచ్చినప్పుడు 50 కిలోల బస్తాకు రూ.600 నుంచి రూ.700 పైగా వ్యాపారులు ధర పెట్టారు. ఇటీవల దిగుబడి ఎక్కువ రావడంతో వ్యాపారులంతా సిండికేట్ అయ్యి ధరను అమాంతం తగ్గించారు. 50 కిలోల బస్తాను కేవలం రూ.100 నుంచి రూ.150 లకే కొనుగోలు చేశారు. దీంతో ఈ పంట సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. పెద్దఅడిశర్లపల్లి మండలం కోనమేకలవారిగూడెం స్టేజి వద్ద దొండ మార్కెట్‌కు స్థలాన్ని ఎంపిక చేశారు. పనులు ఈ మధ్యే ప్రారంభమయ్యాయి. మంత్రి ఆదేశాలతోనైనా మార్కెట్ల పనులు పూర్తయి, వచ్చే సీజన్‌లో పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావాలని రైతులు కోరుతున్నారు. మంత్రి 45 రోజుల్లోనే పూర్తి కావాలని ఆదేశించారు. ఈ లెక్కన చూస్తే అక్టోబర్ 6లోగా పనులు పూర్తి కావాలి. కానీ ఆలోపు పూర్తవుతాయా..? అని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

పండ్లతోటల సాగు ఇలా (ఎకరాల్లో)

బత్తాయి	1,89,347
నిమ్మ	40,000
దొండ	3,000

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దివ్యచరణ్ తదితరులు

భువనగిరిఅర్బన్ : వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రాచకొండ కమిషనరేట్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ దివ్యచరణ్‌రావు అన్నారు. బుధవారం భువనగిరిలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ట్రాఫిక్ రూల్స్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్రిబుల్ రైడింగ్ చేయరాదని, 18 ఏళ్ల వయస్సు లోపు ఉన్నవారు వాహనాలు నడపరాదన్నారు. ప్రతి వాహనదారుడు ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్ తోపాటు అన్ని పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆటోల్లో పరిమితికి మించి ఎక్కువ మందిని తరలించొద్దని సూచించారు. నో పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు నిలుపవద్దని, సెల్‌ఫోన్లలో మాట్లాడుతూ, మద్యం సేవించి డ్రైవింగ్ చేయొద్దని, కారు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ ఎంఏ రషీద్, ఎస్‌ఐలు నాగేశ్వర్‌రావు, లచ్చీరాం తదితరులు పాల్గొన్నారు.

ఎకరానికి రూ.15 లక్షలు చెల్లించాలి

రామన్నపేట : కాళేశ్వరం ప్రాజెక్ట్ కాల్వల నిర్మాణం వల్ల భూములు కోల్పోయే రైతులకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం ఎకరానికి రూ. 15 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి కోరారు. బుధవారం రామన్నపేటలో జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. భూములు కోల్పోయే రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా మెప్పించి పనులు చేయిస్తామని ప్రకటించారని.. ఇప్పుడు రిజిస్ట్రేషన్ ఆధారంగా పరిహారం చెల్లిస్తామని అధికారులు చెప్పడం రైతులను మోసగించడమేన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించకుంటే రైతులను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. గన్నెబోయిన విజయభాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గాదె నరేందర్, బల్గూరి ముత్తయ్య, కల్లూరి నగేష్, పబ్బతి లింగయ్య, కందుల హన్మంత్, బోయిని ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

చెరువుల్లో నీరేదీ..?

▶ మొదటి పేజీ తరువాయి

చెరువుల్లో చేపలను వదిలే బాధ్యతను గ్రామ పంచాయతీలకు అప్పగించనున్నారు.

నీటి కొరత : ఉమ్మడి జిల్లాలో ఎక్కడా వర్షాలు సమృద్ధిగా కురవలేదు. ఖరీఫ్ ప్రారంభంలో మురిపించి ఆ తర్వాత ముఖం చాటేశాయి. దీంతో మెజార్టీ చెరువులు 1/3 శాతం కూడా నిండలేదు. 25 శాతం లోపు 2,553 చెరువులు, 25 నుంచి 50శాతం లోపు 1,283 చెరువులు నిండాయి. ఈసారి అన్ని చెరువుల్లో చేప పిల్లలను వదిలి గ్రామాల అభివృద్ధికి మరింత ప్రోత్సాహం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయిం చి ప్రణాళికలు రూపొందించింది. అయితే చేప పిల్లల పంపిణీకి ఇంకా తేదీ ఖరారు కాలేదు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో..

జిల్లాలో ఈసారి 1.96లక్షల చేప పిల్లలను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ముందుగా నీటివసతి ఉన్న చెరువుల్లో వదలనున్నారు. ఇందుకోసం ఇరిగేషన్ అధికారులనుంచి మత్స్యశాఖ వివరాలు సేకరిస్తోంది. మత్స్య సంఘాలతోపాటు పంచాయతీరాజ్ శాఖ చెరువులు, కుంటల్లో చేప పిల్లలను వదలనున్నారు. మత్స్య కార్మిక సంఘాలు లేని చోట గ్రామ పంచాయతీలకు బాధ్యత అప్పగిస్తారు.

ముందుగా చేపలు వేయొద్దు..

గత ఏడాది లాభనష్టాలను మత్స్య శాఖ అంచనా వేసి పలు నిర్ణయాలు తీసుకుంది. మత్స్య కార్మిక సంఘాలు ముందుగా తమ చేప పిల్లలను చెరువుల్లో వేసి.. ఆ తర్వాత ప్రభుత్వం సరఫరా చేసిన వాటిని వదిలితే ఇబ్బందులు తలెత్తాయి. ఈసారి మత్స్య సంఘాలు సొంతంగా చేప పిల్లలు వదలొద్దని అధికారులు సూచించారు.

చేప పిల్లల లక్ష్యం జిల్లాల వారీగా ఇలా...

యాదాద్రి భువనగిరిలో	1.96 కోట్లు
నల్లగొండలో	4.94కోట్లు
సూర్యాపేటలో	4.46కోట్లు

పంపిణీ చేయనున్న చేప పిల్లల రకాలివే..

చెరువులు, కుంటల్లో వదలడానికి ప్రభుత్వం కొన్ని ప్రత్యేక రకాల చేపలను ఎంపిక చేసింది. కట్ల రోహు, బంగారు తీగ, నిగాల చేప పిల్లలను వేయనున్నారు. ఇందుకోసం ప్రభుత్వం టెండర్లు నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కైకలూరు నుంచి చేప పిల్లలను ఇక్కడికి తీసుకువస్తారు.

చెరువుల్లో ఉన్న నీటి లభ్యత వివరాలు (శాతం)

జిల్లా	0–25 శాతం	25–50	50–75	75–100	100 పైన
యాదాద్రి	846	105	68	70	04
నల్లగొండ	1,467	471	193	116	58
సూర్యాపేట	240	707	305	00	02
మొత్తం	2,553	1283	566	186	64

SUICIDES

బాగోగులు చూసుకోలేక 'పోతున్నా'

"రోజు రోజుకూ జ్ఞాపక శక్తి సన్నగిల్లుతోంది.. ఆరోగ్యం సహకరించడం లేదు.. నా జీవనవిధానంలో కూడా మార్పు వస్తోంది.. మీ బాగోగులు సరిగా చూసుకోలేక పోతున్నా.. బతికుండి బాధ పెట్టలేకే వెళ్లిపోతున్నా మన్నించండి" అంటూ భార్యాబిడ్డలకు సూసైడ్ నోట్ రాసి ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్ రైలు కింద పడి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ విషాదకర ఘటన మిర్యాలగూడ మండల పరిధిలో బుధవారం వెలుగులోకి వచ్చింది.

- రైలుకింద పడి ట్రాఫిక్ కానిస్టేబుల్ బలవన్మరణం
- క్షమించండంటూ భార్య, బిడ్డలకు విజ్ఞప్తి
- 12వ తేదీ నుంచి జేబులోనే సూసైడ్ నోట్
- అనారోగ్యం,కుటుంబ సమస్యలే కారణాలు
- ఏరియా ఆస్పత్రిలో మిన్నంటిన రోదనలు


ట్రాక్ పక్కన శ్రీనివాసచారి మృతదేహం

మిర్యాలగూడ రూరల్ : నల్లగొండ జిల్లా కేంద్రానికి చెందిన తంగళ్లపల్లి సత్యనారాయణ, రంగమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు, కుమార్తె సంతానం. సత్యనారాయణ పోలీస్ శాఖలోనే హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవారు. వీరిలో రెండో కుమారుడైనా శ్రీనివాసచారి చిన్నతనం నుంచే చదువులో చురుకైన వాడు. డిగ్రీ పూర్తి చేసి కానిస్టేబుల్ ఉద్యోగం సంపాదించాడు. ఈయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.


ఏడాది క్రితం ప్రమాదం

నల్లగొండలోనే నివాసముంటున్న శ్రీనివాసచారి తిప్పర్తిలో విధులు నిర్వహించేవాడు. ఏడాది క్రితం రోడ్డు ప్రమాదంలో శ్రీనివాసచారికి తీవ్ర గాయాలయ్యాయి. కాలు విరగడంతో చాలా కాలం వరకు బాధపడ్డాడు. ఇటీవల రెండు మాసాల క్రితమే అతడికి తిప్పర్తి నుంచి మిర్యాలగూడ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యాడు. అప్పటి నుంచి మిర్యాలగూడ హౌసింగ్ బోర్డు కాలనీలో అద్దెకు ఉంటూ విధులు నిర్వహిస్తున్నాడు.

గుర్తింపు కార్డును చూసి..

మండలం పరిధిలోని వాటర్ ట్యాంక్ తండా సమీపంలో బుధవారం తెల్లవారుజామున రైలు పట్టాలపై వ్యక్తి మృతదేహం పడి ఉండడాన్ని స్థానికులు గమనించారు. అక్కడ పడి ఉన్న గుర్తింపు కార్డును చూసి కానిస్టేబుల్ మృతదేహంగా గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే డీఎస్పీ సురభి రాంగోపాల్ రావు, ట్రాఫిక్, రైల్వే ఎస్‌ఐలు సర్దార్‌నాయక్, అచ్యుత్‌రావులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ సమస్యల కారణంగానే గుర్తుతెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుని ఉంటాడని భావిస్తున్నారు. మృతుడి జేబులో లభించిన సూసైడ్‌నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి సమీప బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పక్షం రోజులుగా జేబులోనే సూసైడ్ నోట్



రోడ్డు ప్రమాదంలో తగిలిన గాయాలతో శ్రీనివాసచారి ఇప్పటి వరకు కూడా బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలోనే కుటుంబంలో జరుగుతున్న తగాదాలకు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నట్టు అతడి జేబులో దొరికిన సూసైడ్‌నోట్‌ను పరిశీలిస్తే తెలుస్తోంది. నోట్‌ను ఈ నెల 12వ తేదీన రాసి ఉండడాన్ని చూస్తే తీవ్ర మానసిక సంఘర్షణకు లోనై చివరకు అఘాయిత్యానికి ఒడిగట్టి ఉంటాడని తెలుస్తోంది.

మాకు దిక్కెవరు దేవుడా..


రోదిస్తున్న కుటుంబ సభ్యులు

శ్రీనివాసచారికి భార్య రాధిక బీటెక్ పూర్తి చేసిన కూతురు భార్గవి, డిగ్రీ ఫైనలియర్ చదువుతున్న కుమారుడు ప్రణీత్ ఉన్నారు. ఇంటి పెద్ద ఇక లేడని తెలుసుకున్న కుటుంబ సభ్యులు బోరున విలపించారు. 'ఎదిగిన పిల్లలకు ఏ దారి చూపకుండా వెళ్లిపోయావా.. ఇక మాకు దిక్కెవరు దేవుడా' అంటూ శ్రీనివాసచారి భార్య రాధిక రోదించిన తీరు పలువురిని కంట తడి పెట్టించింది. సున్నిత మనస్తత్వం గల శ్రీనివాసచారి మరణవార్తను తెలుసుకుని బంధువులు పెద్ద సంఖ్యలో ఆస్పత్రికి చేరుకోవడంతో రోదనలు మిన్నంటాయి. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని రాధిక తల్లిగారి ఊరైన నేరేడుచర్లకు తరలించి దహనసంస్కారాలు నిర్వహించారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

సంస్థాన్‌నారాయణపురం : పురుగుల మందు తాగి ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మండలంలోని సర్వేల్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గుంటోజు భిక్షమాచారి(40)కి ముగ్గురు కుమార్తెలు. ఇద్దరికి వివాహాలు జరుగగా మరో అమ్మాయికి జరగాల్సి ఉంది. రెండో కూతురు ప్రసవం కోసం ఇటీవలే పుట్టింటికి వచ్చింది. అసలే నిరుపేద కుటుంబం కావడం, ఆపై ఇతను మద్యానికి బానిస కావడంతో ఇంటి ఖర్చులకు సైతం డబ్బులు సమకూరడం లేదు. ఈ క్రమంలో మద్యం సేవిస్తున్న విషయంలో భార్య పారిజాత మృతుడిని ప్రశ్నించింది. ఆ సమయంలో మద్యం మత్తులో ఉన్న భిక్షమాచారి మనస్తాపానికి గురై ఇంటి నుంచి బయటికి వెళ్లి పురుగుల మందు తాగాడు. ఆ తర్వాత ఇంటికి చేరుకుని విషయాన్ని చెప్పాడు. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మరణించినట్టు ప్రకటించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడి భార్య పారిజాత ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ మల్లేశ్వరి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పెళ్లి చేస్తారని..

గుర్రంపోడు : పెళ్లి చేస్తారనే ఆందోళనతో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మండలకేంద్రంలో బుధవారం జరిగింది. ఎస్‌ఐ క్రాంతికుమార్ కథనం ప్రకారరం మండలకేంద్రంలోని తురుపాటి గోపాల్ (23) అనారోగ్యంతో బాధపడుతున్నాడు. తల్లిదండ్రులు పెళ్లి సంబంధాలు చూస్తూ, ఇటీవల మనుగోడుకు సంబంధం చూసేందుకు వెళ్లి వచ్చారు. అప్పటి నుంచి తనకు పెళ్లి చేస్తే సమస్యలు వస్తాయని, భార్యకు అన్యాయం చేసినవాడినవుతానని బాధపడుతున్నాడు. ఈ క్రమంలో బుధవారం ఇంటి నుంచి చెప్పాపెట్టకుండా వెళ్లిపోయి గ్రామ శివారులోని ఏఎమ్మార్పీ కాల్వ గట్టు వెంట చెట్టుకు ఉరేసుకున్నాడు. మృతుని తండ్రి తురుపాటి సోమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


గోపాల్ మృతదేహం

Deaths

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

సూర్యాపేట క్రైం : రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ ఘటన బుధవారం తెల్లవారుజామున సూర్యాపేట జనగాం క్రాస్‌రోడ్డు.. 65వ నంబర్ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. వివరాలు.. కొన్ని రోజుల నుంచి గుర్తుతెలియని యాచకుడు జనగాం క్రాస్‌రోడ్డులోని హోటళ్ల వద్ద భిక్షాటన చేసుకుంటూ ఉంటున్నాడు. రోజుమాదిరిగానే తెల్లవారుజామున హోటళ్ల సమీపంలో నిద్రలో నుంచి మేలుకుని రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో విజయవాడ నుంచి హైదరాబాద్‌వైపు వెళ్తున్న లారీ అతడిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యాచకుడి మృతదేహం రెండు ముక్కలైయింది. అయితే ఈ ప్రమాద దృశ్యాన్ని చూసిన వారు చాలా సేపటివరకు మనిషినా.. లేక ఇంకే ఇతర జంతువేమోనని పట్టించుకోకుండా చూసి పోయారు. సమీపంలోని దుకాణం నిర్వాహకులు దగ్గరకు వెళ్లి పరిశీలించి చూడగా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం చేరవేశారు. ఎస్‌ఐ బాసిత్ ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్థానిక ఏరియాస్పత్రికి తరలించారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి..

చౌటుప్పల్ : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఖైతాపురం గ్రామానికి చెందిన గోపి భిక్షపతి(65) ఈ నెల 27న ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో జాతీయ రహదారిపై ఖైతాపురం స్టేజీ సమీపంలో వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన అతన్ని చికిత్స నిమిత్తం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. సీఐ నవీన్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పిచ్చికుక్క దాడిలో 20 మందికి గాయాలు

నార్కట్‌పల్లి : పిచ్చికుక్క దాడిలో 20 మందికి గాయాలయ్యాయి. ఈ ఘటన నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టులో చోటు చేసుకుంది. వివరాలు.. గ్రామంలో పిచ్చికుక్క తెల్లవారుజాము నుంచి వీధుల్లో తిరుగుతూ కనిపించిన వారిపై దాడి చేసి గాయపరిచింది. ఈ దాడిలో 20 మంది వ్యక్తులు, 15 గేదెలు గాయపడ్డాయి. చివరకు గ్రామస్తులు దానిని కర్రలతో కొట్టి చంపేశారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి గాయపడిన వారిని కామినేని ఆస్పత్రికి తరలించారు. అదే విధంగా పశువైద్యాధికారిని గ్రామానికి పిలిపించి గాయపడిన పశువులకు చికిత్స చేయించారు.

గురువారం । ఆగస్టు । 31 । 2017 సాక్షి

వాతావరణం

రానున్న 24 గంటల్లో సౌరాష్ట్ర, కచ్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తర పశ్చిమ బెంగాల్, పశ్చిమ తీర ప్రాంతాల్లో మధ్యస్థం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో మిగిలిన ప్రాంతాల్లో, జార్ఖండ్, బిహార్, ఉత్తర ప్రదేశ్ పర్వతాలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో, ఉత్తర ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, హరియాణా, పంజాబ్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయి.

నల్లగొండ / గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం

32.6°/24.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.5	27.6
కోల్‌కతా	35.2	26.0
బెంగళూరు	28.5	31.1
ముంబై	30.5	23.1
చెన్నై	36.1	25.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.8/27.0	కాకినాడ	33.8/24.0
ఒంగోలు	36.6/26.0	ఖమ్మం	33.0/20.0
చిత్తూరు	36.5/26.0	విశాఖపట్నం	32.7/24.6
తిరుపతి	36.5/26.0	శ్రీకాకుళం	32.6/26.5
అనంతపురం	35.0/25.0	విజయనగరం	32.6/26.5
విజయవాడ	35.0/24.6	నల్లగొండ	32.6/24.0
కడప	34.8/26.0	ఆదిలాబాద్	32.6/21.0
గుంటూరు	34.8/24.0	హైదరాబాద్	32.0/22.3
కర్నూలు	34.6/25.0	రంగారెడ్డి	32.0/22.3
కరీంనగర్	34.2/25.2	నిజామాబాద్	31.9/24.0
ఏలూరు	34.0/25.6	మెదక్	31.7/21.6
రాజమండ్రి	34.0/25.6	వరంగల్	31.6/24.5
తాడేపల్లిగూడెం	34.0/25.6	మహబూబ్‌నగర్	31.4/23.0


బుల్లితెర W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 గూఢచారి 117
ఉ.09.30 శేషాద్రి నాయుడు
మ.12.00 పోస్ట్‌మ్యాన్
మ.03.00 శ్రీమతి వెళ్లొస్తా
సా.06.00 ఆంధ్రుడు




మూవీస్ నౌ
ఉ.08.20 స్పిసిస్
ఉ.10.20 క్లిఫ్ హ్యాంగర్
మ.02.45 రష్ అవర్ 3
సా.05.55 సూపర్‌మాన్ రిటర్న్స్
రా.09.00 టాయ్ స్టోరీ




హెచ్‌బీవో
ఉ.08.09 ఘోస్ట్ షిప్
ఉ.09.42 ఫూల్స్ గుడ్
ఉ.11.38 కుంగ్‌ఫు పాండా 2
సా.05.10 ఐరన్ మ్యాన్ 3
రా.07.00 ద అకౌంటెంట్



సోనీ పిక్స్
ఉ.0626 సెంటర్ స్టేజ్
ఉ.11.26 బ్యాటిల్‌షిప్
మ.01.47 ద ఇంక్రెడిబుల్ హల్క్
సా.06.13 వాటర్‌వరల్డ్
రా.09.00 జురాసిక్ పార్క్



మా మూవీస్
ఉ.07.00 పెద్దోడు చిన్నోడు
ఉ.09.00 ఆనంద్
మ.12.00 షాక్
మ.03.00 ఎందుకంటే ప్రేమంట
సా.05.00 సింగం



జీ సినిమా
ఉ.07.50 ఆవారా పాగల్ దీవానా
ఉ.10.54 ఐ
మ.02.42 సిర్ఫ్ తుమ్
సా.05.41 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 నామ్ షబానా

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ



యాదాద్రి సమాచారం

- ఉదయం 4 గంటల నుంచి ఆలయం తెరుస్తారు.
- ఉదయం 4గంటల నుంచి 4:30 గంటల వరకు స్వామి అమ్మవార్లకు సుప్రభాతం.
- ఉదయం 4:30 గంటల నుంచి 5:00 గంటల వరకు బాలబోగం.
- ఉదయం 5:00 గంటల నుంచి 6:00 గంటల వరకు స్వామి అమ్మవార్లకు అభిషేకం.
- ఉదయం 6:00 గంటల నుంచి 7:15 గంటల వరకు సహస్రనామార్చన, ఆరాధన.
- ఉదయం 7:15 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు ప్రారంభం.
- మధ్యాహ్నం 12:00గంటల నుంచి 12:30గంటల వరకు స్వామి అమ్మవార్లకు నివేదన.
- మధ్యాహ్నం 12:30 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- మధ్యాహ్నం 3:00 గంటల నుంచి 4 :00 గంటల వరకు ఆలయం మూసివేత.
- సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు ప్రారంభం.
- రాత్రి 7:00 గంటల నుంచి రాత్రి 8:15 గంటల వరకు ఆరాధన, సహస్రనామార్చనలు.
- రాత్రి 8:15 గంటల నుంచి 9గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- రాత్రి 9గంటల నుంచి 9:30 గంటల వరకు పవళింపు సేవ, దర్శనాలు నిలిపివేత.
- రాత్రి 9:30 గంటల నుంచి 10గంటల వరకు ద్వార భంధనం, ఆలయం మూసివేత.
- **విశేషాలు** : ఉదయం 8:30 గంటల నుంచి 10గంటల వరకు సుదర్శన హోమం, 10గంటల నుంచి 12గంటల వరకు స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణం.



నాటుకోళ్ల పెంపకంతో అదనపు ఆదాయం

హుజూర్‌నగర్ రూరల్ :



నాటుకోళ్లకు గింజలు వేస్తున్న మహిళ

రైతులకు పాడిపరిశ్రమ తర్వాత అదనపు ఆదాయం ఇచ్చేది నాటుకోళ్ల పెంపకమే. పౌల్ట్రీలు రాక ముందు నాటుకోళ్ల పెంపకానిదే పైచేయి. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారికి మంచి మాంసాహారాన్ని అందించే వాటిలో మొదటిగా చెప్పుకునేవి నాటుకోళ్లు. వీటినే పెరటి కోళ్లు అని కూడా అంటారు. వీటికి గుడ్లు పెట్టే సామర్థ్యం, మాంసం ఉత్పత్తి తక్కువగా ఉంటుంది. కానీ వీటి ధర మాత్రం ఎక్కువగానే ఉంటుంది. వీటి పెంపకంలో తగు జాగ్రత్తలు తీసుకుంటే మంచి లాభాలు గడించవచ్చు. నాటు కోళ్ల పెంపకం, వాటికి వచ్చే వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను హుజూర్‌నగర్ మండల పశువైద్యాధికారి డాక్టర్ కొండేటి వీరారెడ్డి తెలిపారు. వివరాలు ఆయన మాటల్లోనే..

పెంచే విధానం..

- నాటుకోడి ఏడాదికి సుమారుగా 40 నుంచి 60 వరకు గుడ్లు పెడుతుంది. ఇందులో 20 శాతం అంటే 10 మేలైన గుడ్లను పొదగడానికి వినియోగిస్తే 21 రోజులకు 10 పిల్లలు వస్తాయి.
- కోడి పొదిగే సమయంలో రెండు రోజులకు ఒకసారి మేతకు వదిలిపెట్టాలి. పొదిగిన పిల్లల్లో కొన్ని వివిధ కారణాల వల్ల 5 పిల్లలు చనిపోయినా 5 పిల్లలు మిగులుతాయి. ఈపిల్లలు పెరిగి పెద్దవయ్యాక 1.5 కిలోల బరువు ఉంటాయి.
- వీటి మార్కెట్ ధర కిలో రూ. 250 వరకూ ఉంటుంది. 5 కోళ్లకు సుమారుగా రూ. 1,875 వరకు ఆదాయం వస్తుంది. పొదగడానికి కాకుండా ఉంచిన మిగిలిన గుడ్లకు సుమారుగా మరో రూ. 200 వరకు వస్తుంది.
- ఒక నాటు కోడి పెట్ట నుంచి ఏడాదికి రూ. 2వేల వరకు ఆదాయం పొందవచ్చు. వీటికి ప్రత్యేక పోషణ అవసరం ఉండదు. పెరటి (నాటు) కోళ్ల పెంచేందుకు అజోల్లాను మేతగా వాడాలి.
- నీటి మీద తేలియాడే చిన్న చిన్న ఆకులు, వేర్లు కలిగిన ఫెర్న్ జాతికి చెందిన మొక్కలు కోళ్లకు మేతగా రోజుకు 50 గ్రాముల వరకు వేసుకోవచ్చు. అజోల్లా పెంపకానికి పెద్దగా ఖర్చు ఉండదు.



తీసుకోవాల్సిన జాగ్రత్తలు


- వేసవిలో నాటుకోళ్లకు జబ్బులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ముందుగానే వాటిని గమనించి పశువైద్యుడిని సంప్రదించాలి. వాటిలో ముఖ్యమైనది కొక్కెర వ్యాధి. ఇది వైరస్ వల్ల కలుగుతుంది.

అధికారి సలహా



కె.వీరారెడ్డి, పశువైద్యాధికారి, హుజూర్‌నగర్

- కలుషితమైన మేత, నీరు, గాలి వల్ల తల్లి కోడి నుంచి గుడ్డు ద్వారా పిల్లలకు ఈవ్యాధి వ్యాపిస్తుంది. కోళ్లు నీరసంగా ఉండి తెల్ల, ఆకుపచ్చ రంగులోకి మారుతూ ఉంటాయి.
- మెడ వెనక్కు తిరుగుతూ ఉండటం, తడబడుతూ నడుస్తున్నట్టు ఉండటం.. తదితర లక్షణాలు కనిపిస్తుంటాయి. మేత సరిగా తినక అవి చనిపోతాయి.
- ఈ వ్యాధి నివారణకు నవంబర్, డిసెంబర్ మాసాల్లో కోళ్లకు వ్యాధి నిరోధక 'ఆర్‌డీకె' టీకా వేయించాలి.
- మరిన్ని జబ్బులు సోకకుండా 'బ్రాడ్‌స్పెక్ట్రం' యాంటిబయాటిక్ మందులు నెలకు కనీసం 3 నుంచి 5 రోజుల వరకు వాడాలి.
- కొక్కెర రోగం తగలకుండా కోడి పిల్లలకు 7వ రోజు, 28వ రోజు 'లసోటా' అనే చుక్కల మందు ఇప్పించాలి.
- జబ్బుబారిన పడ్డ కోళ్లను ఆరోగ్యంగా ఉన్న కోళ్లనుంచి వేరుచేయాలి. వ్యాధి సోకిన కోళ్లరెట్ట, దాణా, నీరు మిగతా కోళ్లు తీసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.
- కోళ్లు ఆరోగ్యంగా ఎదిగేందుకు నెలకు వారం రోజుల పాటు 'లివర్ టానిక్'లు నీళ్లలో కలిపి ఇప్పించాలి.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	రూ.144	రూ.168

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

వృషభం: శ్రమాధిక్యం. పనుల్లో తొందరపాటు. ప్రయాణాలలో అవాంతరాలు. వ్యయ ప్రయాసలు. బంధువులతో తగాదాలు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.



మిథునం: చిరకాల స్వప్నం నెరవేరుతుంది. విద్యావకాశాలు. ప్రముఖులతో పరిచయాలు. పలుకుబడి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థిక ప్రగతి. పరిచయాలు పెరుగుతాయి. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

సింహం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళ పరిస్థితి.

కన్య: కొన్ని సమస్యలు వేధిస్తాయి. ఆరోగ్యభంగం. ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. దూరప్రయాణాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు పెరుగుతాయి.

తుల: పరిచయాలు పెరుగుతాయి. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. ఉద్యోగావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

వృశ్చికం: కుటుంబ, ఆరోగ్యసమస్యలు. వ్యయప్రయాసలు. ఆదాయానికి మించిన ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

ధనుస్సు: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. భూములు, వాహనాలు కొంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

మకరం: శ్రమ పెరుగుతుంది. ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా ఒత్తిడులు. దైవ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో నిరాశ.

కుంభం: పలుకుబడి పెరుగుతుంది. శుభవార్తలు. వాహనయోగం. చర్చలు ఫలిస్తాయి. వస్తులాభాలు. వ్యాపారాలలో పురోగతి. ఉద్యోగులకు విధుల్లో చికాకులు తొలగుతాయి.

మీనం: పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల సాయం అందుతుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

– సింహంభట్ల సుబ్బారావు



భువనగిరి : తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామ పరిధిలో రోడ్డుపై ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో ప్రమాదాలు జరిగుతున్నాయి. అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదు. వెంటనే ట్రాన్స్‌పార్మర్‌ను తొలగించాలని కోరుతున్నాం.

- ఫొటో పంపినవారు : బాల్‌రెడ్డి, ఇబ్రహీంపూర్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 99492 36458

అద్దె భవనాల్లో 'అంగన్‌వాడీ'లు

- ఇబ్బందులు పడుతున్న నిర్వాహకులు
- పట్టించుకోని అధికారులు



రాంలింగంపల్లిలో పాఠశాల గదుల్లో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం

భూదాన్‌పోచంపల్లి : ఆరు సంవత్సరాల లోపు చిన్నారుల సంరక్షణే ధ్యేయంగా జాతీయ సమగ్ర శిశుసంరక్షణ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలను ప్రారంభించారు. కానీ అంగన్‌వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించ లేదు. దీంతో సగానికి పైగా అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. మండల వ్యాప్తంగా 46అంగన్‌వాడీ కేంద్రాలుండగా వీటిలో 13 కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. 8 కేంద్రాలను అద్దెభవనంలో నిర్వహిస్తుండగా, మిగతావి పాఠశాలల్లోని అదనపు తరగతి గదుల్లో, కమ్యూనిటీ హాలు, యువజన సంఘాల భవనాలలో నిర్వహిస్తున్నారు. ఇందులో 3 ఏళ్లలోపు పిల్లలు 1328, అలాగే 3 నుంచి 6 ఏళ్లలోపు 862 మంది చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉంటున్నారు.

అసంపూర్తిగా భవనాలు..

గతంలో ప్రభుత్వం ఎన్‌ఆర్‌జీఎస్ పథకం కింద అంగన్‌వాడీలకు మండలంలో 10 నూతన భవనాలను మంజూరు చేసింది. కానీ కొన్ని చోట్ల భవనాలు పూర్తయిన పిల్లలకు అందుబాటులోకి రాలేదు. మరికొన్ని చోట్ల భవన నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. రేవనపల్లి, రాంలింగంపల్లి, జలాల్‌పురం అంగన్‌వాడీ కేంద్రాలు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



అంగన్‌వాడీ కేంద్రానికి సొంత బిల్డింగ్ లేక స్కూల్లో నడిపిస్తున్నారు. కానీ స్కూల్ స్లాబ్ అంతా పగుళ్లు పట్టి సీకులు తేలి ప్రమాదకరంగా మారింది. చిన్నపాటి వర్షానికే కురుస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే అధికారులు స్పందించి నూతన భవనాన్ని మంజూరు చేయాలని కోరుతున్నాం.

- గంగదేవి లక్ష్మి, రాంలింగంపల్లి

న్యూస్ బాక్స్

షామీర్‌పేట్ చెరువును రిజర్వాయర్‌గా మార్చాలి

బొమ్మలరామారం : గోదావరి జలాలతో షామీర్‌పేట్ చెరువును రిజర్వాయర్‌గా మార్చి మండలానికి సాగు నీరు అందించాలని బీజేపీ జిల్లా నాయకుడు మాదిరెడ్డి సుభాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. గోదావరి జలాల కోసం బీజేపీ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని బుధవారం మండల కేంద్రంలో పలువురు అధికారులకు, ప్రజలకు అందజేశారు.కార్యక్రమంలో చిమ్ముల భూపాల్‌రెడ్డి, పక్కీరు రాజేందర్‌రెడ్డి, రవిశంకర్, రాజు గౌడ్, కిరణ్‌గౌడ్, నర్సింహ పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

భువనగిరిఅర్బన్ : రైతులు యాజమాన్య పద్ధతులతో పంటలు సాగు చేసి అధిక దిగుబడి సాధించాలని వ్యవసాయ శాఖ అధికారులు రమేష్‌బాబు, ఎస్.శ్రీనివాస్‌లు అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పశువైద్య కార్యాలయంలో ఆత్మ పథకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో లావణ్య, సోమయ్య, వేణు తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని వినతి

భువనగిరిటౌన్ : మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల వేతనాల పెంపుకు కౌన్సిల్‌లో తీర్మాణం చేయాలని కోరుతూ టీఆర్‌ఎస్‌కేవీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం. వెంకటయ్య, నర్సింగ్‌రావు, నక్కల చిరంజీవి, పాశం మహేష్, లక్ష్మయ్యలు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : ప్రభుత్వం మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని సీఐటీయూ నాయకులు దాసరి పాండు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్మికులు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాయ కృష్ణలు పాల్గొన్నారు.

వంట గది నిర్మించాలి

బొమ్మలరామారం : మండల కేంద్రంలో గల మోడల్ స్కూల్‌లో వంట గది నిర్మించాలని డిమాండ్ చేస్తూ బీసీ విధ్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి ఉడుతల రమేష్ మండల కేంద్రంలో బుధవారం ఎంపీపీ తిరుపతిరెడ్డికి వినతి పత్రం అందజేశారు.

సృజనాత్మకతను వెలికితీయొచ్చు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డీఈఓ

భువనగిరిఅర్బన్ : సహా పాఠ్య కార్యక్రమాలు విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాలు వెలికితీసేందుకు ఉపయోగపడుతాయని డీఈఓ ఆర్.రోహిణి అన్నారు. బుధవారం స్థానిక బచ్‌పన్ అకడమిక్ హైట్స్ స్కూలులో రాష్ట్ర విద్య పరిశోధన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి జానపద నృత్య పోటీలు నిర్వహించారు. అనంతరం జానపద నృత్య పోటీల్లో మొదటి బహుమతి పొందిన తంగడపల్లి జెడ్పీహెచ్‌ఎస్, రెండో బహుమతి పొందిన ఆలేరు జెడ్పీహెచ్‌ఎస్ బాలుర, జెడ్పీహెచ్‌ఎస్ రాజాపేట పాఠశాలలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ నోడల్ ఆఫీసర్ దశరథరెడ్డి, ఏఎంఓ రఘురాంరెడ్డి, రాజశేఖర్, దిడ్డి బాలాజీ పాల్గొన్నారు.

- పరిసరాల పరిశుభ్రత పాటించాలి

భూదాన్‌పోచంపల్లి: ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని తహసీల్దార్ అశోక్‌రెడ్డి అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజేంద్రపసాద్, ఏఎస్ఓ నర్సిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రాజేశ్ పాల్గొన్నారు.

ముదిరాజ్ ఆత్మగౌరవ ర్యాలీని జయప్రదం చేయాలి

భువనగిరిఅర్బన్ : వచ్చె నెల 11న ముదిరాజ్ యువత ఆధ్వర్యంలో చేపట్టిన ముదిరాజ్ ఆత్మగౌరవ ర్యాలీని జయప్రదం చేయాలని ముదిరాజ్ మహాసభ యువత రాష్ట్ర అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీనుముదిరాజ్ అన్నారు. బుధవారం మండలంలోని చీమల కొండూరు గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యాదాద్రిభువనగిరి జిల్లా ముదిరాజ్ యువత అధ్యక్షుడు వల్లపు విజయ్‌ముదిరాజ్, కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పండుగ బాలుముదిరాజ్, మల్లిఖర్జున్, కనకయ్య, మల్లేష్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

చెర్వుగట్టు హుండీ ఆదాయం రూ. 25,63,722



హుండీ లెక్కిస్తున్న సిబ్బంది, భక్తులు

చెర్వుగట్టు (నార్కట్‌పల్లి) : చెర్వుగట్టు శ్రీపార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలోని హుండీలను బుధవారం లెక్కించారు. 53 రోజులకు గాను రూ.25,63,722 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారి సైకం అంజనారెడ్డి తెలిపారు. గట్టుపైన రూ.22,69,256 ఆదాయం, గట్టు కింద అమ్మవారి ఆలయంలో రూ.2,94,426 ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు, ప్రత్యేకంగా అన్నదానం హుండీకి రూ.72,624 వచ్చినట్లు వివరించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ సుమతి, ప్రధాన అర్చకుడు రామలింగేశ్వరశర్మ, సూపరింటెండెంట్ తిరుపతిరెడ్డి, సిబ్బంది రామారావు, వి.శంకర్, ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజయ్య, రాజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'సాక్షి' మైత్రి మహిళ ఆధ్వర్యంలో.. టైలరింగ్ కోర్సులో

నేటినుంచి శిక్షణ తరగతులు

సాక్షి మైత్రి మహిళ

'సాక్షి' మైత్రి మహిళ ఆధ్వర్యంలో గురువారం నుంచి టైలరింగ్ కోర్సులో శిక్షణ ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శిక్షణలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు వెల్లడించారు.

శిక్షణలో నేర్పించే అంశాలు..

బేసిక్స్‌లో..

మెథడ్స్ ఆఫ్ కటింగ్, మెథడ్స్ ఆఫ్ స్టిచింగ్, బేబీ ఫ్రాక్స్, డ్రెస్ పెటి కోట్స్, శారీ పెటికోట్స్.

బ్లౌజెస్‌లో..

రౌండ్ నెక్ బ్లౌజ్, స్కారో నెక్, హైనెక్, బ్యాక్‌ఓపెన్, కాలర్‌నెక్, ప్యాచ్‌వర్క్, బోట్‌నెక్, ప్రిన్సెస్‌కట్ బ్లౌజెస్.

డ్రెస్సెస్‌లో..

స్మాల్ అంబ్రెల్లా టాప్, ఫిష్ అంబ్రెల్లా టాప్, సెమీ గౌన్, సెమీ అండ్ ఫుల్ పాటియాలా.

శిక్షణ తేదీలు

30.8.17 నుంచి 27.9.17 వరకు.. (25 రోజులు) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు

ఆసక్తి గల వారు నేరుగా..

ఆసక్తి గల వారు నేరుగా శిక్షణ కేంద్రానికి వచ్చి ఫీజు చెల్లించి, తరగతులకు హాజరుకావచ్చు.

ఫీజు : 2,000

రిజిస్ట్రేషన్లు, శిక్షణ స్థలం : అనూ బ్యూటీపార్లర్, రవీంద్రనగర్, వినాయక టెంపుల్ దగ్గర, నల్లగొండ.

వివరాలకు : సెల్ : 7730881499 నంబర్‌ను సంప్రదించగలరు.

అంగన్‌వాడీ భవనాల బిల్లులు చెల్లించాలి

- మహిళా, శిశు సంక్షేమ స్థాయి సంఘ సమావేశంలో సభ్యుల డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న కమిటీ చైర్మన్ చింతల వరలక్ష్మి

నల్లగొండ : అంగన్‌వాడీ భవనాల నిర్మాణ బిల్లులు వెంటనే చెల్లించాలని మహిళా, శిశు సంక్షేమ స్థాయి సంఘ సమావేశంలో సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం జెడ్పీ కార్యాలయంలో మహిళా, శిశు సంక్షేమ స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కమిటీ చైర్మన్ చింతల వరలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వివిధ అంశాలపైన సమీక్షించారు. అంగన్‌వాడీ భవన నిర్మాణాలు పూర్తయినా బిల్లులు చెల్లించడం లేదని గ్రామాల్లో సర్పంచ్‌లు ఫిర్యాదు చేస్తున్నారని సభ్యులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. నిధులు కొరత లేదని, సాంకేతిక సమస్యల కారణంగానే బిల్లులు ఆగిపోయాయని అధికారులు వివరించారు. అనాథ చిన్నారులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం సక్రమంగా అందడం లేదని వివరించారు. కార్పస్ ఫండ్ కింద ప్రైవేటు ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందిస్తున్నట్టు పీడీ పుష్పలత తెలిపారు. ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పనిచేస్తున్న హమాలీలకు కమీషన్ చెల్లింపు రూ.5ల నుంచి రూ. 13లకు పెంచాలని సభ్యులు నిర్ణయించారు. ఈ మేరకు సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు.

అధికారులు హాస్టళ్లను విజిట్ చేయాలి..

సంక్షేమ శాఖల అధికారులు ప్రభుత్వ వసతి గృహాలను విధిగా తనిఖీ చేయాలని సాంఘిక సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్ చుక్కా ప్రేమలత సూచించారు. హాస్టళ్లలో బయోమెట్రిక్ పనిచేయడం లేదని, దీంతో విద్యార్థులకు మెనూ సక్రమంగా అందడం లేదన్నారు. కోడిగుడ్డు, చికెన్ సరిగా పెట్టడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన అధికారులు మాట్లాడుతూ సెప్టెంబర్ నుంచి బయోమెట్రిక్ విధానం పనిచేస్తదని, మెనూ అమల్లో ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో సభ్యులు నాగమణి, శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి



బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు

నల్లగొండ టౌన్ : కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ పందిరి వెంకటేశ్వరమూర్తి, సెక్రటరీ జనరల్ గోన మోహన్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు నల్లగొండ కలెక్టరేట్ నుంచి గడియారం సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి పనిభారాన్ని తగ్గించాలన్నారు. సెప్టెంబర్ 1న మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిర్వహించే నిరసన కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రవణ్‌కుమార్, సత్యనారాయణరెడ్డి, నర్సింహాచారి, ఎల్వీ శాస్త్రి, కృష్ణమూర్తి, ఇంద్రసేనారెడ్డి, కమలాద్రి, రాకేష్‌కుమార్, రమణ, మాధవి, రమాదేవి, సోమేశ్వరి, రమ్యసుధ, వెంకటనర్సమ్మ, సునీత, ఎన్.పిచ్చయ్య, భాస్కర్, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ జైలు ఏర్పాటుకు స్థల పరిశీలన

చందంపేట(దేవరకొండ) : నేరెడుగొమ్ము మండలంలోని పెద్దమునిగల్ గ్రామ పరిధిలో ఓపెన్ జైలు ఏర్పాటు చేసేందుకు బుధవారం దేవరకొండ ఆర్డీఓ లింగ్యానాయక్ స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నెం. 299లోని 289 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఓపెన్ జైలు కోసం పరిశీలించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థల పరిశీలన జరిపి అధికారులకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు. పెద్దమునిగల్ గ్రామ పరిధిలో సుమారు 300 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించినట్లు తెలిపారు. ఖైదీల కోసం జైలు ఏర్పాటు చేసి అందులో వ్యవసాయ పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట తహసీల్దార్ పగిడిమర్రి శంకర్, నయాబ్ తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, ఆర్ఐ శ్రీను తదితరులు ఉన్నారు.

అన్నివర్గాల అభివృద్ధికి కేసీఆర్ కృషి

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి



చెక్కును అందజేస్తున్న విప్ సునీతామహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట :

అన్నివర్గాల అభివృద్ధికి కేసీఆర్ కృషి చేస్తున్నాడని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం తుర్కపల్లి, బొమ్మలరామారం, రాజపేట, యాదగిరిగుట్ట మండలాలకు చెందిన 89మందికి రూ.45లక్షల39వేల కల్యాణలక్ష్మి, షాద్‌ముభారక్, 52మందికి రూ.11లక్షల31వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదింటిలో పుట్టిన ఆడపిల్లకు సీఎం కేసీఆర్ భరోసాగా నిలుస్తుడన్నారు. పేదింటి ఆడపిల్ల వివాహానికి కల్యాణ లక్ష్మీ ద్వారా రూ.75,116, గర్భిణీ స్త్రీలకు అంగన్‌వాడీలో పౌష్టికాహారం, ప్రసవం సమయంలో కేసీఆర్ కిట్‌తో పాటు రూ.12వేల అందిస్తున్నారని తెలిపారు. మహిళ సంఘాలకు స్త్రీ నిధి ద్వారా రుణాలు కల్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి ముందుకు సాగుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎంతో మంది నిరుపేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా నిధులు ఇస్తున్నారని తెలిపారు.

బంగారు తెలంగాణ కేసీఆర్‌తోనే సాధ్యం

భువనగిరిఅర్బన్ : బంగారు తెలంగాణ సీఎం కేసీఆర్ తోనే సాధ్యమవుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. జడల అమరేందర్‌గౌడ్ అన్నారు. బుధవారం గ్రామంలో మిషన్ భగీరథలో భాగంగా గ్రామానికి నీటి సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న నీటి సమస్య మిషన్ భగీరథతో తొలగిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఇ లక్ష్మణ్, టీఆర్‌ఎస్ మండలశాఖ అధ్యక్షుడు ఎస్. బీరుమల్లయ్య, గ్రామ సర్పంచ్ కొండ స్వామి, జి. సతీష్, చంద్రం, రాములు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ మహేందర్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ కాలే సుమలత, ఎంపీపీ గడ్డమీది స్వప్న, జడ్పీటీసీ కర్రె కమలమ్మ, తహసీల్దార్లు రామకృష్ణ, నాగలక్ష్మి, రాంమూర్తి ఉన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం టీఆర్‌ఎస్ పార్టీ రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగు చేయడంలో రైతులు పడుతున్న కష్టాలను తొలగొంచేందుకు ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందన్నారు. రైతు సమన్వయ కమిటీలతో ఎన్నో ప్రయోజనాలు చేకూరనున్నాయని పేర్కొన్నారు. పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. త్వరలోనే కమిటీల నియామకం జరుగుతుందన్నారు. కమిటీలో నియమితులైన సభ్యులు రైతుల పక్షాన నిరంతరం పని చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, సర్పంచ్‌లు ఎం.ధయాకరాచారి, సుర్వి మల్లేష్, మాచర్ల కృష్ణ, సుధాకర్‌రెడ్డి, అల్మాసిపేట కృష్ణ, మహేశ్వరి, నాయకులు భూపాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, పర్వతాలు, డీఆర్ రాము, వెంకటేశం,గుండెబోయిన అయోధ్య, బుచ్చిరెడ్డి, చింతల ధామోదర్ రెడ్డి, ఊడుగు మల్లేష్, చిరంజీవి, బాబాషరీఫ్, రాంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, అంజిరెడ్డి, ప్రతాపరెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఆవిష్కరించాలి

భువనగిరి : పట్టణంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహాన్ని వెంటనే ఆవిష్కరించాలని బీసీ సంక్షేమ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల రాజు అన్నారు. జ్యోతిరావుపూలే విగ్రహాన్ని అవిష్కరించాలని కోరుతూ బుధవారం విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుంచి విగ్రహం ఆవిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విగ్రహాన్ని వెంటనే ఆవిష్కరించకపోతే బీసీ విద్యార్థి, యువజన, మహిళ సంఘాల ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య చేతుల మీదగా ఆవిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇంతియాజ్, దండు నరేష్, పద్మ, రమేష్, బాలరాజ్, అంజమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధి కోసమే ‘రూర్బన్’ పథకం

- బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గంగిడి మనోహర్‌రెడ్డి



మాట్లాడుతున్న గంగిడి మనోహర్‌రెడ్డి

చౌటుప్పల్ : సమగ్రాభివృద్ధి కోసమే చౌటుప్పల్‌ను శ్యాంప్రసాద్ ముఖర్జీ నేషనల్ రూర్బన్ మిషన్ పథకంలో చేర్పించేందుకు కృషి చేశామని బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి దఫా నుంచి రూర్బన్ పథకాన్ని సాధించేందుకు ప్రయత్నాలు సాగించామన్నారు. కేంద్ర గ్రామాణాభివృద్ధి శాక మంత్రి నరేంద్రసింగ్‌తోమర్, అప్పటి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వెంకయ్యనాయుడుల ప్రత్యేక చొరవతో సాధ్యమయ్యిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యేకు ఇందులో ఎలాంటి సంబంధంలేదని తెలిపారు. ఈ విషయాన్ని రాజకీయ అవసరాలకు వాడుకోవాలనుకోవడం సరైందికాదన్నారు. కేంద్రం వివిధ పథకాలతో ప్రజలను సమస్యల నుంచి విముక్తి చేయాలని చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కనీసం ప్రతిపాదనలు పంపలేని స్థితిలో ఉందని విమర్శించారు. రాజకీయాలు ఎన్నికల సమయంలోనే తప్ప ఇతర సమయాలలో రాజకీయాలకతీతంగా అభివృద్ధి కోసం సమిష్టిగా పని చేయాలని సూచించారు. రూర్బన్‌తో మండలానికి రానున్న మూడేళ్ల కాలంలో రూ.100కోట్ల నిధులు రానున్నాయని తెలిపారు. కేంద్ర గ్రామాణాభివృద్ధి శాఖా మంత్రి నరేంద్రసింగ్ తోమర్ వచ్చే నెలలో రాష్ట్రానికి రానున్నారని తెలిపారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు దూడల భిక్షం, వైస్ ఎంపీపీ కాయితి రమేష్, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, రమనగోని శంకర్, మన్నె ప్రతాపరెడ్డి, బాతరాజు సత్యం, వనం ధనుంజయ్య, ఎల్కరాజు కోటయ్య, రాదారపు సత్తయ్య, పోలోజు భాస్కరాచారి, చీరూరి వెంకటేశం, ఎల్కరాజు వెంకటేశ్, చింతకింది కిషోర్, బాస్కర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

భువనగిరి : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీఎన్‌జీఓ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మందడి ఉపేందర్ రెడ్డి అన్నారు. కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఉద్యోగులు, ఉపాధ్యాయుల నిరసన కార్యక్రమంలో భాగంగా స్థానిక రహదారి బంగ్లా నుంచి వినాయక చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ విధానం అమలు చేయకపోతే జాతీయ స్థాయిలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదిన బ్లాక్‌డేగా పరగణిస్తూ జిల్లా కలెకర్ కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీఎన్‌జీఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సహదేవ్, వెంకటేశ్వర్లు, ఖాదీర్, వేణుగోపాల్‌రెడ్డి, రామ్మోహన్, మోహన్‌రెడ్డి, భగత్, అశోక్, చందులాల్, అంజన్‌కుమార్, శంకర్‌నాయక్, ఖలీముద్దీన్ పాల్గొన్నారు.

సామూహిక సెలవుకు మద్దతు

చౌటుప్పల్ : సెప్టెంబరు 1న నిర్వహించే సామూహిక సెలవు కార్యక్రమానికి పీఆర్‌టీయూ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మోటె సత్తయ్య తెలిపారు. బుధవారం మండలంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో రాజిరెడ్డి, కేఆర్ మాధవరెడ్డి, ఉపేందర్‌జీ, సత్యనారాయణరావు, దశరథ, రవీందర్‌రెడ్డి, నాగమణి, విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు, టీవిరావు పాల్గొన్నారు.

రాజాపేట : సీపీఎస్ విధానం రద్దు కోసం సామూహిక సెలవుకు పీఆర్‌టీయూ టీఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎలిమినేటి రవిందర్, బల్ల ఉపేందర్ రావులు అన్నారు. బుధవారం రాజాపేట మండల కేంద్రంలో పీఆర్‌టీయూ టీఎస్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడు పాకాల కిష్టఫర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వీ వెంకట్ రెడ్డి, నాయులు మహేందర్‌రెడ్డి, మాధవరెడ్డి, రవిందర్ నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్ పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డులో ఆర్‌యూబీలను నిర్మించాలి



మాట్లాడుతున్న శోభారాణి

ఆలేరు : వరంగల్ నుంచి హైద్రాబాద్ (163) జాతీయ రహదారిని తప్పిస్తూ ఏర్పాటు చేసిన బైపాస్ రోడ్డులో జీడికల్, వంగపల్లి రూట్‌లలో ఆర్‌యూబీలను నిర్మించాలని టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండ్రు శోభారాణి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన అఖిలపక్షం సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆర్‌యుబీలను నిర్మించకుంటే నిత్యం ప్రమాదాలు జరిగే అవకాశముందన్నారు. ఈ విషయమై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చామకూర అమరేందర్‌రెడ్డి, ఎండి సలీం, ఐలి సత్తయ్య, పసుపునూరి వీరేశం, చెక్క వెంకటేశం, ఆరె రాములు, జూకంటి పౌల్, జూకంటి పెద్ద ఉప్పలయ్య పాల్గొన్నారు.

బిల్లులు ఇవ్వడం లేదని ఆగ్రహం



బిల్లులు చూపిస్తున్న అడివయ్య

యాదగిరికొండ : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి దేవస్థానంలో బిల్లులు ఇవ్వకుండా అధికారులు వేధిస్తున్నారని గోశాల గడ్డిని వేసే కాంట్రాక్టర్ అడివయ్య బుధవారం దేవస్థానం కార్యాలయంలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ గోశాలలో ఆవులకు పచ్చి గడ్డిని గత రెండు సంవత్సరాలుగా అందిస్తున్నానని పేర్కొన్నారు. కానీ గోశాల ఇన్‌చార్జ్‌గా పనిచేసే రామారావు గత మూడు నెలలుగా బిల్లులను ఇవ్వకుండా వేధిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు నెలలుగా కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ఉన్నతాధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

సమావేశాన్ని జయప్రదం చేయాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆలేరు : సెప్టెంబర్ 10న మోటకొండూరు మండల కేంద్రంలో జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం ఏఐకెఎంఎస్ ఆధ్వర్యంలో పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్నం సత్యనారాయణ మాట్లాడారు.కార్యక్రమంలోరాజయ్య, శ్రీను, సాయిమల్లయ్య, భాస్కర్, సత్యనారాయణ, సుదర్శన్, రాచకొండ జనార్దన్, కుమార్ పాల్గొన్నారు.

- కారు డ్రైవింగ్‌పై ఆసక్తి చూపుతున్న యువత, మహిళలు
- అందుబాటులో డ్రైవింగ్ స్కూళ్లు
- 20 రోజులపాటు శిక్షణ

షికారుకు సై..



నకిరేకల్ : డ్రైవింగ్ నేర్చుకుంటున్న మహిళ

నకిరేకల్ :

కార్ల ధరలు మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులోకి రావడం, డ్రైవింగ్ చక్కని ఉపాధి అవకాశాలు కల్పిస్తుండడంతో ప్రజలు కారు డ్రైవింగ్‌పై ఆసక్తి చూపిస్తున్నారు. డ్రైవింగ్‌లో శిక్షణ ఇచ్చేందుకు మండలకేంద్రాల్లో సైతం డ్రైవింగ్ స్కూల్స్ ఏర్పాటు కావడంతో ముఖ్యంగా యువత, మహిళలు కారు డ్రైవింగ్‌కు సై అంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇప్పటికే పదుల సంఖ్యలో డ్రైవింగ్ స్కూళ్లు ఆవిర్భవించాయి. నకిరేకల్ పట్టణంలో మూడేళ్ల క్రితం ఒక్క డ్రైవింగ్ స్కూల్ ఉండగా ప్రస్తుతం వీటి సంఖ్య ఐదుకు చేరుకుంది. ఆయా స్కూల్స్ పరిధిలో ఇప్పటి వరకు 1,500 మంది డ్రైవింగ్‌పై తర్ఫీదు పొందారు. ఇతర వాహనాలపై ఒకటి రెండు రోజుల్లో నేర్చుకోవడం కంటే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డ్రైవింగ్ స్కూల్‌లో శిక్షణ పొందడం ద్వారా డ్రైవింగ్‌లో పరిపూర్ణత సాధించవచ్చని శిక్షకులు చెబుతున్నారు. డ్రైవింగ్ పూర్తిగా అవగాహన ఉండడంతో పాటు స్కూల్‌లో ఇచ్చే సూచనలు, సలహాలు ప్రమాదాల నివారణకు ఎంతో తోడ్పడతాయన్నారు. 20 రోజుల పాటు శిక్షణ అందిస్తే రూ.2వేలు ఫీజు తీసుకుంటూ స్కూల్ నిర్వాహకులు, డ్రైవింగ్‌లో శిక్షణ ఇస్తున్నారు.

చక్కని ఉపాధి అవకాశాలు

డ్రైవింగ్‌లో శిక్షణ పొందే వారు కనీస విద్యార్హతతోనే లైసెన్స్ పొంది వివిధ రకాలుగా ఉపాధి పొందే అవకాశాలు ఉంది. పాఠశాలలోని వాహనాలు, సొంతంగా కార్లు కొనుగోలు చేసి అద్దెకు తిప్పడంతో పాటు ఆర్టీసీలో డ్రైవర్ పోస్టులకు ఎంపికయ్యే అవకాశం ఉంటుంది. ప్రతి నెల రూ.5వేల నుంచి రూ.10వేల వరకు పొందే వీలుండడంతో డ్రైవింగ్ నేర్చుకునేందుకు గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువకులు, నిరుద్యోగులు ఎక్కువగా ఆసక్తి కనబరుస్తున్నారు.

డ్రైవింగ్‌లో శిక్షణ ఇలా..

- మొదటి మూడు రోజులు వాహనంపై పూర్తిగా అవగాహన కల్పించడం, బేసిక్స్‌లో శిక్షణ ఇవ్వడం, గేర్లు క్లచ్, ఎక్సలేటర్ ఇతర పరికరాలను ఎలా వినియోగించాలో ముందుగా వివరించడం.
- ఆ తర్వాత 10 రోజుల పాటు ప్రతిరోజు 7కిలో మీటర్ల మేర పట్టణ పరిసరాల్లో శిక్షణ ఇవ్వడం.
- మరో 10 రోజులు పట్టణంలో ట్రాఫిక్ రద్దీగా ఉండే ప్రదేశాలలో డ్రైవింగ్‌లో తర్ఫీదు.
- డ్రైవింగ్ నేర్చుకునే సమయంలో శిక్షణార్థులు ఎటువంటి తప్పులు చేసినా, ప్రమాదాలు జరగకుండా శిక్షకుల వద్దనే గేర్లు, ఎక్సలేటర్, క్లచ్ ఆపరేట్ చేసే వీలుగా వాహనంలో ఏర్పాట్లు ఉంటాయి.
- రోడ్డుపై ఏఏ ప్రదేశాల్లో ఎంత స్పీడుతో వెళ్లాలి. ఎలాంటి జాగ్రత్తలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలో అవగాహన కల్పిస్తారు.
- ఆర్అండ్‌బీ రోడ్ల వెంబడి ఏర్పాటు చేసే అన్ని రకాల గుర్తులు తెలియజేస్తారు.

జాబ్‌కు వెళ్లేందుకు..



డ్రైవింగ్‌పై ఎంతో ఆసక్తి ఉంది. ప్రస్తుతం ద్విచక్ర వాహనం నడుపుతూ బ్యాంక్ విధులకు వెళ్తున్నాను. కారు డ్రైవింగ్ కూడా వస్తే అందులోనే వెళ్లవచ్చు. తొలుత స్టీరింగ్ పట్టుకున్నప్పుడు కొంత భయం వేసింది. ఆ తర్వాత కారు నడుపుతుంటే భయం తొలిగి సరదాగా నడుపుతున్నా.

- ప్రగతి, ఎస్‌బీఐ సిబ్బంది, నకిరేకల్

భయం వీడితే సులభం



డ్రైవింగ్ నేర్చుకునే వారు ముందుగా భయం వీడాలి. ఆత్మవిశ్వా సంతో డ్రైవింగ్ చేస్తే శిక్షణ పొందడం చాలా సులువుగా ఉంటుంది. శిక్షణ పొంది డ్రైవింగ్ చేస్తే పొరపాట్లు జరగకుండా ఉంటాయి. తద్వారా ప్రమాదాలు జరగవు. శిక్షణార్థులకు డ్రైవింగ్‌పై పూర్తిగా అవగాహన కల్పిస్తాం. ఇప్పటి వరకు మా డ్రైవింగ్‌స్కూల్ ద్వారా 1,000మందికిపైగా శిక్షణ పొందారు.

- నిమ్మనగోటి నర్సింహ, శిక్షకుడు, పవన్‌సాయి డ్రైవింగ్‌స్కూల్, నకిరేకల్

మనిషి జీవితాన్ని చదువు ఎలా నిలబెడుతుందో తెలియజేయడానికి ఉదాహరణ ఈ పల్లె. ఒక దీపం వేల దీపాలను వెలిగించినట్టుగా.. ఊళ్లో కొందరు చదువుకున్న వారుంటే ఎంత మందిని ఉన్నతులుగా తీర్చిదిద్దవచ్చో నిరూపించింది..ఈ గ్రామం. ఊరును, అక్కడి ప్రజల జీవితాన్ని ఓ చిన్న ఆశ్రమ పాఠశాల ఎంతగానో మార్చివేసింది. కొలువుల పల్లెగా గుర్తింపు పొందిన నల్లగొండ జిల్లా చందంపేట మండలం తెల్దేవర్‌పల్లి గ్రామంపై ప్రత్యేక కథనం



తెల్దేవర్‌పల్లిలో ఇంటికో ప్రభుత్వ ఉద్యోగి

- రూ.లక్షకుపైగా జీతం తీసుకుంటూ ఉన్నత స్థాయిలో ఉన్న వారి సంఖ్య వందల్లోనే..
- ఊరి ప్రజల జీవితాన్ని మలుపుతిప్పిన చిన్న ఆశ్రమ పాఠశాల

ఉద్యో

దేవరకొండ :

ఊళ్లకు దూరంగా.. గుట్టల మధ్య విసిరేసినట్లు ఉన్న తెల్దేవర్‌పల్లి కొలువుల ఊరుగా పేరొందింది. రెండుసార్లు సాగర్ కృష్ణాజలాలతో ముంపునకు గురైతే వలస వచ్చి ఉంటున్న ఊరిది. ఇంటికో ఉద్యోగి ఉన్న ఒకటిరెండు ఊళ్ల గురించి మనకు తెలుసు. ఊరంతా డ్రైవర్లున్న ఊరి గురించి కూడా తెలుసు. కానీ ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడి నెలకు రూ.లక్షకుపైగా జీతం తీసుకుంటున్న ఉన్నత ఉద్యోగులు ఈ ఊళ్లో చాలా మందే ఉన్నారు.. ఇక చదువుకున్న వారికి కొదవే లేదు. ఇంత ఘనత సాధించడానికి కారణం ఏమిటంటే ఆ ఊరి బడే.

ఉన్నత ఉద్యోగాల్లో వందల మంది..

3,500 మంది ఓటర్లున్న ఈ ఊరు.. నియోజకవర్గ కేంద్రానికి 30 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ఊళ్లో ఉండి అక్కడి ఆశ్రమ పాఠశాలలో చదువుకుని ఉన్నత ఉద్యోగాల్లో ఉన్న వారు ఎంతో మంది ఉన్నారు. జాయింట్ కమిషనర్లుగా, వివిధ శాఖలకు డైరెక్టర్లుగా, మేనేజర్లుగా, డెవలప్‌మెంట్ ఆఫీసర్లుగా, కాలేజీ ప్రిన్సిపాళ్లుగా ఎంతో మంది వివిధ ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో డాక్టరేట్ పట్టాలు పుచ్చుకున్న వారూ ఉనా విద్యార్థులకు కొదవే లేదు. సరాసరిన ఇం ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా రూరల్ డెవలప్ గా పనిచేస్తున్న సపావట్ మోతీలాల్‌ది కు బోర్డులో డివిజనల్ ఇంజనీర్‌గా పని చేస్తు సీ రామగుండంలో మేనేజర్‌గా పని చేస్తు జువాలజీలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చే ప్‌మెంట్ కార్పొరేషన్‌లో అసిస్టెంట్‌గా పని ఊరే. హిందూస్థాన్ కార్పొరేషన్ పెట్రోలిం పీసీఎల్)లో మేనేజర్‌గా పని చేస్తున్న ప్రత లీమ్యానాయక్‌తో పాటు వైజాక్ జూనియ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న బిచ్చానాయక్, ఇక స్థానికంగా ఉంటూ

ఆధ్యాత్మికం

యాదగిరికొండ (ఆలేరు) : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బుధవారం ఆలయ అర్చకులు తిరుమంజన సేవ, గరుఢ వాహనసేవ, అష్టోత్తరాలు, సువర్ణ పుష్పార్చన వంటి నిత్యార్చనలతో పాటు విశేష పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వయం భూమూర్తులకు పంచామృతాలతో అ షేకం చేసి పట్టువస్త్రాలు ధరింపజేశారు. సాయ త్రం వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా అల కారం చేసి స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను గరు వాహన సేవలో బాలాలయంలో ఊరేగించారు. కార్య మంలో ఆలయ ప్రధానార్చకులు కారంపూడి నరసింహ చార్యులు, గట్టు యాదగిరిస్వామి, మంగళగిరి నరసింహ మూర్తి, ఆలయ అధికారులు సంద్ర మల్లేష్, రఘు తదిత లు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనారసింహుడికి విశేష పూజలు



ఆలయంలో నిత్య కల్యాణం నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

మన ఊరు


తెల్దేవర్‌పల్లి గ్రామ వ్యూ

గుల ఊరు!

స్థిరపడ్డారు. ఇందులో పీహెచ్‌డీ,
న్నారు. ఇక బీటెక్ పూర్తి చేసిన
ంటికో ఉద్యోగి ఉంటారు.
మెంట్‌లో జాయింట్ కమిషనర్
డా ఇదే గ్రామం. సెంట్రల్ రైల్వే
న్న థావుర్యానాయక్‌ది, ఎన్‌టీపీ
న్న లక్ష్మానాయక్‌ది, మైన్స్ అండ్
స్తున్న మోహన్‌లాల్‌ది, డైరీ డెవల
చేస్తున్న మౌనికది కూడా ఈ
యం కార్పొరేషన్ లిమిటెడ్(హెచ్
తాప్, డీఈఓగా పని చేస్తున్న
ర్ కాలేజీ

ట్రాన్స్‌కో ఏఈగా పని చేస్తున్న చందు, ఏఓగా పని చేస్తున్న కేతావత్ లక్పతి, ఎల్‌ఐసీ ఎస్‌డీఏ సురేందర్ ఇలా చెప్పుకుంటూ పోతే ఒకరు ఇద్దరు కాదు వందల్లో ఉంటారు. ఇక ఇక్కడ చదువుకుని విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారు కూడా సుమారు పది మంది వరకు ఉంటారు. అంతే కాదు.. టీచర్లు, ఎల్‌ఐసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, డ్రైవర్లు, కండక్టర్లు ఇతర ఉద్యోగాల్లో స్థిరపడ్డ వాళ్లు కూడా చాలా మందే ఉంటారు. వీరిని చూసి గ్రామ యువకులు స్ఫూర్తిగా తీసుకుంటారు.

ఆశ్రమ పాఠశాలే బీజం

బడి ఉంటేనే బాట పడుతుంది.. చదువుకుంటేనే భవిష్యత్ ఉంటుంది. ఇంత మందికి భవిష్యత్ ఇచ్చింది మాత్రం ఆ ఊరి ఆశ్రమ పాఠశాలే. పాఠశాలలే గగనమైపోయిన ఆ రోజుల్లో అప్పటి ఎంపీ రవీంద్ర నాయక్ 1979లో ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేయించారు. ఆ ఆశ్రమ పాఠశాలే ఇంత మంది ఉన్నతికి బీజమైంది. అప్పట్లో ఆ ఊళ్లో ఉన్న గిరిజనులు, పెద్ద మనుషులు చదువుకొమ్మని పిల్లలను ప్రోత్సహించారు. ఆ పిల్లలే నేటి యువతకు స్ఫూర్తిగా మారారు. వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకున్నారు. అప్పట్లో ఆ ఊరికి బావోజీగా ఉండి సర్పంచ్‌గా పనిచేసిన భగవాన్‌జీ కొంత మంది విద్యార్థులను ప్రోత్సహించడం, వారు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడడంతో అక్కడి యువతకు చదువు ప్రాధాన్యత తెలిసివచ్చింది. చదువుకుంటే భవిష్యత్తు ఉంటుందన్న ఆలోచన మొదలైంది. ఆ ఆలోచనే నేడు ఎంతో మందిని ఉన్నత స్థాయిలో నిలబెట్టింది.

ఆశ్రమ పాఠశాల ఏర్పాటు మా అదృష్టం



ఒక్కపూట తిండి కోసం రోజులకు రోజులు శ్రమపడ్డాం. మా అదృష్టానికి ఊరికొచ్చిన ఆశ్రమ పాఠశాల తోడైంది. అప్పట్లో మాకు చదువు చెప్పిన టీచర్లు కూడా నిబద్ధతతో పని చేశారు. అదే ఈ రోజు మా ఎదుగుదలకు కారణమైంది. చదువుకుంటే ఏమవుతుంది అనడానికి ఒకరి నుంచి ప్రారంభమైన స్ఫూర్తి.. ఇప్పుడు వందల మందిని చదువుకున్న వారిగా నిలబెట్టింది.

- థావుర్యానాయక్, సెంట్రల్ రైల్వే డీఈ

చదువుకుంటేనే భవిష్యత్



మా ఊళ్లో ఇంటికో ఉద్యోగి ఉన్నారు. చదువు ఉంటేనే ఎదగ్గలం అన్న ఆలోచన జనాల్లో వచ్చింది. ఆ ఆలోచనే తమ పిల్లలను ఎలాగైనా చదివించాలని తల్లిదండ్రుల్లో బలమైన ఆశయంగా మారింది. నాతో పాటు చదువుకున్న వాళ్లు ఇంకా ఉద్యోగ ప్రయత్నాల్లో కూడా ఉన్నారు. నాకంటే ముందు చదువుకున్న వారు లక్షలకు లక్షలు జీతం తీసుకుంటున్న వాళ్లూ ఉన్నారు. ఏదేమైనా చదువుకుంటేనే భవిష్యత్. ఈ విషయం పెద్దలు పిల్లలకు చెప్పాలి. పిల్లలు కష్టపడి ఎదగాలి.

- చందు, ట్రాన్స్‌కో ఏఈ

ప్రభుత్వ హాస్టల్‌లో ఉంటూ చదువుకున్నాం..



1974 ముందు వరకు తెల్దేవర్‌పల్లిలో చదువుకున్న వాళ్లు ఒకరిద్దరు కూడా లేరు. కానీ బావోజీ చదువుకున్న ప్రాధాన్యతను తెలిపారు. అప్పుడే ఊరికి ఆశ్రమ పాఠశాల కూడా వచ్చింది. చదువుకోవడం మొదలుపెట్టాం. ఎంతో శ్రమకోర్చాం, కష్టపడ్డాం. ప్రభుత్వ హాస్టల్‌లో ఉంటూ చదువుకున్నాం. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగం పొందాం. నన్ను చూసి ఎంతో మంది చదువు విలువను గుర్తించగలిగారు. నేను కూడా చదువుకుంటే ఉద్యోగాలు వస్తాయని వారిలో స్ఫూర్తిని నింపడానికి ప్రయత్నించా.

- ఎస్. మోతీలాల్, రూరల్ డెవలప్‌మెంట్ జాయింట్ కమిషనర్

సాక్షరభారత్ కేంద్రాల నిర్వహణకు నిధులు మంజూరు కాకపోవడం, కోఆర్డినేటర్లకు కూడా వేతనాలు సక్రమంగా రాకపోవడం, ఉద్యోగభద్రత లేకపోవడంతో గ్రామ, మండల కోఆర్డినేటర్లు ఆందోళన బాట పట్టారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన సమ్మె ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడో రోజుకు చేరుకుంది.

ఆందోళన బాటలో..

మూడో రోజుకు చేరిన సాక్షరభారత్ కోఆర్డినేటర్ల సమ్మె
- **మూతపడిన వయోజన విద్యాకేంద్రాలు**
- **ఉమ్మడి జిల్లాలో 2,369 మంది మండల, గ్రామ కోఆర్డినేటర్లు**

అర్వపల్లి (తుంగతుర్తి) :

నిరక్షరాస్యతను నిర్మూలించి, సంపూర్ణ అక్షరాస్యత సాధనకు గ్రామాల్లో 2010 ఆగస్టులో వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో సాక్షరభారత్ కేంద్రాలు ఏర్పాటయ్యాయి. కాంట్రాక్ట్ పద్ధతిలో గ్రామ, మండల కోఆర్డినేటర్లను నియమించారు. గ్రామ పంచాయతీకి ఇద్దరు గ్రామ కోఆర్డినేటర్లు, మండల స్థాయిలో మండల కోఆర్డినేటర్‌ను ఏర్పాటు చేసి కేంద్రాల నిర్వహణ చేస్తున్నారు. కానీ ప్రభుత్వం కేంద్రాల నిర్వహణకు నిధులు మంజూరు చేయకపోవడంతో కేంద్రాలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి.

అన్నీ బంద్

సాక్షరభారత్ గ్రామ కోఆర్డినేటర్లకు నెలకు రూ. 2,000, మండల కోఆర్డినేటర్లకు నెలకు రూ. 6,000 చొప్పున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి గౌరవ వేతనాలు చెల్లిస్తున్నాయి. ఇందులో 70శాతం కేంద్ర వాటా కాగా, 30 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. అయితే 15నెలల నుంచి గౌరవ వేతనాలు నిలిచిపోయాయి. అలాగే కేంద్రాలకు వచ్చే పేపర్ బిల్లులు 16నెలల నుంచి రావడం లేదు. నిర్వహణ ఖర్చుల బిల్లులు బంద్ అయ్యాయి. దీంతో సాక్షరభారత్ కేంద్రాల నిర్వహణ కష్టంగా మారింది.

ఉమ్మడి జిల్లాలో కోఆర్డినేటర్ల వివరాలు

గ్రామ కోఆర్డినేటర్లు	2,310 మంది
మండల కోఆర్డినేటర్లు	59మంది

జిల్లాలవారీగా...

జిల్లా	గ్రామకోఆర్డినేటర్లు	మండల కోఆర్డినేటర్లు
నల్లగొండ	1002	27
సూర్యాపేట	646	18
యాదాద్రిభువనగిరి	662	14



మోతెలో సమ్మె చేస్తున్న సాక్షరభారత్ కోఆర్డినేటర్లు

ముతపడిన కేంద్రాలు

కోఆర్డినేటర్లు మూడు రోజులుగా సమ్మెకు దిగడంతో గ్రామాల్లో వయోజన విద్యాకేంద్రాలు మూతపడ్డాయి. ప్రతిరోజు కేంద్రాలకు వెళ్లి పత్రికలు, పుస్తకాలు చదువుకునే వారు ఇబ్బంది పడుతున్నారు. కోఆర్డినేటర్లు ఆయా మండల పరిషత్ కార్యాలయాల ఎదుట సమ్మె చేస్తున్నారు.

డిమాండ్లు ఇవీ..
- ఉద్యోగ భద్రత కల్పించాలి
- గ్రామ కోఆర్డినేటర్లకు నెలకు రూ.10వేలు, మండల కోఆర్డినేటర్లకు రూ. 30వేలు వేతనం నెలనెలా చెల్లించాలి.
- గ్రామాల్లోని వయోజన విద్యా కేంద్రాలను గ్రంథాలయాలుగా మార్చాలి.
- కోఆర్డినేటర్లకు బీమా సౌకర్యం కల్పించాలి
- వయోజన విద్యాశాఖను పంచాయరాజ్‌శాఖలో విలీనం చేయాలి.
- నిర్వహణ బిల్లులు ప్రతినెలా చెల్లించాలి.
- మండల కోఆర్డినేటర్లను క్రమబద్ధీకరించి కొత్త జిల్లాలలో ఏశాఖలలోనైనా సేవలను వినియోగించుకునేలా చేయడం.

ఉద్యోగ భద్రత కల్పించాలి



వయోజన విద్యా కేంద్రాల్లో పనిచేసే గ్రామ, మండల కోఆర్డినేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి. అలాగే హెచ్‌ఆర్ పాలసీ వర్తింపజేయాలి. గ్రామ కోఆర్డినేటర్లకు నెలకు రూ. 10వేలు, మండల కోఆర్డినేటర్లకు నెలకు రూ. 30వేల వేతనం చెల్లించాలి.

- మిడతనపల్లి సురేష్, వయోజన విద్యా కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

కుటుంబం గడవడం కష్టంగా మారింది



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2,369 మంది గ్రామ, మండల కోఆర్డిటర్లు పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఇచ్చే గౌరవ వేతనాలతో కుటుంబంగడవడం కష్టంగా మారింది. నిర్వహణ ఖర్చులు కూడా సక్రమంగా రాక ఇబ్బంది పడుతున్నాం. పత్రికల బిల్లులు కూడా నెలనెలా చెల్లించాలి.

- పి. యుగేంధర్, మండల కో ఆర్డినేటర్

అరకపట్టిన కర్షకులకే..

- రైతు సమన్వయ కమిటీలో ప్రాతినిధ్యం
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి
- ఉమ్మడి జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం


కలెక్టర్ల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

దురాజ్‌పల్లి(సూర్యాపేట) : పట్టా భూమి కలిగి సొంతంగా వ్యవసాయం చేస్తున్న కర్షకులకే గ్రామ రైతు సయన్వయ కమిటీలో ప్రాతినిధ్యం కల్పించనున్నట్లు రాష్ట్ర విద్యుత్, ఎస్సీకులాల అభివృద్ధిశాఖ మాత్యులు జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధ వారం సూర్యాపేట కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు గౌర వ్‌ఉప్పల్, సురేంద్రమోహన్, అనితారామచంద్రన్, సం యుక్త కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతో నిర్వహించిన సమావేశంలో రైతు సమాఖ్యల ఏర్పాటుపై మంత్రి చర్చిం చారు. ప్రభుత్వం రూపొందించిన విధివిధానాలను కచ్చితంగా అమలు చేయాలని వ్యవసాయాధికారులకు ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే రైతు సమాఖ్యలో సామాజిక, సమతుల్యాన్ని పాటించాలని తెలిపారు. రెవెన్యూ గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని పదిహేను మంది రైతులతో రైతు సమన్వయ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. గ్రామ రైతు సమన్వయ కమిటీల్లో సభ్యులుగా ఉన్న రైతులు మాత్రమే మండల స్థాయిలో 24మంది, జిల్లాస్థాయిలో 24 మంది, రాష్ట్రస్థాయిలో 42మందితో నియమించే రైతు సమా ఖ్యలలో నియామకం ఉండనున్నట్లు తెలిపారు. స్వయంగా రైతు అయిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు వ్యవ సాయంలో ఉన్న సాధక బాధకాల పట్ల పూర్తిగా అవగాహన ఉన్న రైతులు మాత్రమే ఇందులో ఉంటారని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి ఈ సమాఖ్యలు కృషి చేస్తా యని తెలిపారు. వ్యవసాయం దాని అనుబంధ రంగాలను సమన్వయ పరిచి రైతుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి ఆదాయాన్ని రెట్టింపు చేయడమే ప్రభుత్వ సంకల్పమ న్నారు. గ్రామ రైతు సమన్వయ కమిటీల నియామకం పట్ల పారదర్శకంగా జవాబుదారితనంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు.

జనవరి నుంచి ప్రతి ఇంటికీ తాగునీరు

జనవరి 1 నుంచి నల్లాల ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు అందించనున్నట్లు మంత్రి జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధ వారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ నుంచి నల్గొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్లు గౌరవ్ ఉప్పల్, సురేంద్రమోహన్, అనితారామచంద్రన్, సంయుక్త కలెక్టర్లు, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మిషన్ భగీరథ పనుల ప్రగతిని చర్చించారు. ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లా, మండల కేంద్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నందున భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకులను నిర్మించనున్నట్లు తెలిపారు. నిర్దేశిత సమ యంలోపు పనులు పూర్తి చేసేందుకు క్షేత్రస్థాయి ఉద్యోగు లు ప్రతిరోజు పని ప్రదేశాలను సందర్శించి పురోగతి నివే దికలు ఇవ్వాలన్నారు. రెగ్యులర్‌గా మానిటరింగ్ చేయాలని అధికారులకు ఆదేశించారు. సీజ్ చేసిన ఇసుకను మిషన్ భగీరథ, ఇంట్రా విలేజ్ పైప్‌లైన్ల నిర్మాణ పనులకు కేటాయించాలని కలెక్టర్లకు సూచించారు. రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాలకు కూడా మిషన్ భగీరథ నీళ్లందే విధంగా పనులు చేయాలని తెలిపారు. పైపులైన్ల పొడగింపు ద్వారా మిషన్ భగీరథ అందించే వెసులుబాటు ఉన్న చోట మంజూరైనప్పటికీ ప్రారంభించని ఓహెచ్‌ఎస్‌ఆర్‌లను రద్దు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- జెడ్పీ చైర్మన్ నేనావత్ బాలునాయక్


స్త్రీశక్తి భవనాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీచైర్మన్

చింతపల్లి : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయ మని జెడ్పీ చైర్మన్ నేనావత్ బాలు నాయక్, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురు వారం మండల కేంద్రంలోని రూ.32లక్షల వ్యయంతో నిర్మిం చిన నూతన స్త్రీ శక్తి భవనాన్ని వారు ప్రారంభించి మాట్లా డారు. గ్రామీణ ప్రాంతాల ప్రజల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ వాంకుడావత్ రవి, జెడ్పీటీసీ జటావత్ హరినాయక్, తహసీల్దార్ దేవదాసు, ఎంపీడీవో మమతబాయి, ఏపీఎం విజయలక్ష్మీ, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన : ఆర్డీఆర్


మాట్లాడుతున్న మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి

నాగారం: రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన సాగుతోందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పసునూర్ గ్రామంలో ఆయన విలేకరు లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు కొత్త కార్యక్రమాలు చేపడుతున్నారని విమర్శించారు. రైతులకు పెట్టుబడుల నిమిత్తం ఎకరాకు సంవత్సరానికి రూ.8000 ఇస్తామని ఖరీఫ్ సీజన్‌కు ముందే ప్రకటించి నేడు మాటమార్చి 2018–19లో అమలు చేస్తా మని చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, ఇంటికో ఉద్యోగం, మైనార్టీలకు, ఎస్టీలకు 12శాతం రిజర్వే లు కల్పిస్తామని మాయమాటలు చెప్పి మోసం చేశారని ధ్వజమెత్తారు. రైతు సమన్వయ కమిటీలతో టీఆర్‌ఎస్ నాయకులకే తప్పా రైతులకు ప్రయోజనం చేకూరదని విమ ర్శించారు. సమావేశంలో లేజర్ కంటివైద్య నిపుణులు డాక్టర్ వడ్డేపల్లి రవికుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెవిటి వెంకన్నయాదవ్, గుడిపాటి నర్సయ్య, రేతినేని శ్రీనివాస్, మద్ది కృష్ణమూర్తి, లింగయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

భూ సర్వేలతో మభ్యపెడుతున్న సర్కార్

- బూడిద భిక్షమయ్యగౌడ్


మాట్లాడుతున్న బూడిద భిక్షమయ్యగౌడ్

మోటకొండూర్ : రాష్ట్రప్రభుత్వం భూ సర్వేల పేరిట ప్రజలను మభ్యపెడుతోందని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా డీసీసీ అధ్యక్షుడు బూడిద భిక్షమయ్యగౌడ్ ఆరోపించారు.బు ధవారం మండల కేంద్రంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతు కమిటీల పేరుతో ప్రభుత్వం పటేల్, పట్వారీ విధానాలను తీసుకొచ్చే ప్రయ త్నం చేస్తోందని విమర్శించారు. మండల కేంద్రానికి చెందిన భూమండ్ల లింగ స్వామి ఆధ్వర్యంలో యువత పెద్ద త్తున పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గంగపురం మల్లే ష్, పచ్చిమట్ల మదార్‌గౌడ్, నెమ్మాని సుబ్రమణ్యం, సిర బోయిన మల్లేష్‌యాదవ్, బీర్ల అయిలయ్య,పన్నాల నవీన్‌రె డ్డి,కానుగంటి బాలరాజ్‌గౌడ్,అంబాల శ్రీను, ముద్దసాని సిద్దులు,రేగు చంద్రశేఖర్, భూమండ్ల మల్లేష్,భైరపాక స్వామి,శీల బాలకృష్ణ,నాగచందర్,పాండు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

- ఐద్వా రాష్ట్ర కార్యదర్శి హైమావతి

కోదాడఅర్బన్: మహిళలకు సమాన పనికి సమాన వేతనం చెల్లించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి బి.హైమావతి డిమాండ్ చేశారు. కోదాడ పట్టణంలోని ఆర్‌ఎస్‌వీ ఫంక్షన్‌హాల్‌లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సదస్సులో భాగంగా బుధవారం మహిళలపై హింస–పాలకుల వైఖరి అనే అంశంపై చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగంలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నా వారికి పనికి తగ్గట్లుగా వేతనాలు లభించడం లేదన్నారు. మహిళా కూలీలు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.ప్రసాద్, ముల్కలపల్లి రాములు, మట్టపల్లి సైదులు, పద్మావతి, బొప్పని పద్మ, కె.ప్రసాద్, జె.బసవయ్య, ఎం.ముత్యాలు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి


బీమా పథకాన్ని ప్రారంభిస్తున్న విప్ సునీత

యాదగిరిగుట్ట: వ్యవసాయ రంగంతో పాటు పాడి పరిశ్ర మను బలోపేతం చేయడానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నా రని ప్రభుత్వ విప్ గొంగిడి సునిత మహేందర్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పశుగ్రామీణాభివృద్ధి, జిల్లా పాడి పరిశ్రమ ఆధ్వర్యంలో పాడి పశువులకు బీమా పథ కాన్ని యాదగిరిగుట్ట మండలం కాచారం పరిధిలోని ధర్మారెడ్డిగూడెంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోనే యాదాద్రి భువనగిరి జిల్లా పాడి పరిశ్రమకు పెద్ద పీట వేస్తుందన్నారు. ఇక్కడ అత్యధికంగా ప్రజలు పాడి పరిశ్ర మపై ఆధారపడుతున్నట్లు చెప్పారు. ఇక్కడి నుంచే అధికంగా పాల ఉత్పత్తి జరుగుతున్నాయన్నారు. ఆలేరు, యాదగిరిగుట్ట, రాజాపేట ప్రాంతాల్లోన్ని ప్రజలు వ్యవసా యంతో పాటు పాడి పరిశ్రమను సమానంగా కాపాడు కుంటూ వస్తున్నారని చెప్పారు. కేసీఆర్ రైతు కుటుంబం నుంచి వ్యక్తి కాబట్టే.. రైతుల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని పేర్కొన్నారు. టిఆర్‌ఎస్ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి, ఆల్డా చైర్మన్ మోతే పిచ్చిరెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో రైతు సంక్షేమాన్ని అప్పటి పాలకులు విస్మ రించారని విమర్శించారు. అంతకు ముందు సంకరజాతికి చెందిన దూడల ప్రదర్శనను విప్ తిలకించారు. అనం తరం గొర్రెల కాపరులకు సబ్సిడీ గొర్రెలను అందజే శారు. కార్యక్రమంలో పశుసంవర్థక శాఖ జిల్లా అధికారి మదన్‌కుమార్, డీఎల్‌డీఏ ఈఓ శ్రీనివాస్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ కాలే సుమలత, పశు వైద్యాధికారి సంధ్య, ఎంపీపీ గడ్డమీది స్వప్న, జెడ్పీటీసీ కర్రె కమ లమ్మ, సర్పంచ్ స్వర్గం పరమేశ్వరీ, ఎంపీటీసీ నమిలే అరుణ తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌కు నీటిని విడుదల చేయించాలి


సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

నల్లగొండ టౌన్ : కర్నాటక రాష్ట్రంపై ఒత్తిడి తీసుకొచ్చి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్ద సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులతో ధర్నా నిర్వహించిన అనంతరం ప్రభు త్వంలో చలనం వచ్చిందన్నారు. అందులో భాగంగా సీఎం కేసీఆర్ నీటిపారుదలశాఖ అధికారులతో హైద రాబాద్‌తో పాటు నల్లగొండ జిల్లా సాగునీటి సరఫరాకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. ఉత్తర తెలంగాణపై వున్న ప్రేమను దక్షిణతెలంగాణపై ముఖ్య మంత్రి కేసీఆర్ చూపడం లేదని విమర్శించారు. గోదావరి నదిపై ఉన్న ప్రాజెక్టుల సత్వర పూర్తికి చూపెడుతున్న ప్రేమను దక్షిణ తెలంగాణలోని కృష్ణానదిపై వున్న ప్రాజె క్టుల పూర్తిపై ఆసక్తిని చూపడం లేదని విమర్శించారు. ఎస్‌ఎల్‌బిసి సొరంగమార్గం, వరదకాల్వ పనుల పూర్తి కోసం ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. సీఎం కేసీఆర్ వివక్షతను విడనాడి పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం కృషి చేయాలని కోరారు. రైతు సమన్వయ కమిటీల ఏర్పాటు ఏకపక్షంగా చేయడం సరికా దని, అన్ని పార్టీలను కలుపుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండా శ్రీశైలం, డబ్బికార్ మల్లేశ్ తదితరులున్నారు.


నార్మాక్ రైతులకూ సబ్సిడీ వర్తింపజేయాలి


మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న నార్మాక్ చైర్మన్

సాక్షి, యాదాద్రి/ సూర్యాపేట రూరల్ : రాష్ట్రంలో విజయడె యిరీ రైతులకు లీటర్ పాలకు ఇస్తున్న రూ.4 సబ్సిడీని నార్మాక్ రైతులకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని పాలకవ ర్గం కోరింది. బుధవారం నార్మాక్ చైర్మన్ గుత్తా జితేందర్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తల సాని శ్రీనివాస్‌యాదవ్, ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్‌శర్మలను కలిసి విజ్ఞప్తి చేశారు. నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల పరిధిలో సుమారు 55వేల మంది పాడిరైతుల ద్వారా రోజు లక్ష లీటర్ల పాలను సేకరిస్తున్నట్లు వారు వివరించారు. కార్యక్రమంలో నార్మాక్ పాలకవర్గ సభ్యులు శ్రీశైలం, చల్లా సురేందర్‌రెడ్డి , కృష్ణారెడ్డి, భూపాల్‌రెడ్డి, శ్రీనివా స్‌రావు, భిక్ష పతి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, వెంకటరాంరెడ్డి, నారా యణరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, జలంధర్‌రెడ్డి, నార్మాక్ ఎండీ రమేష్ ఉన్నారు


> ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో కేవలం తొమ్మిది నెలల్లోనే పూర్తిచేసిన భక్తరామదాసు ప్రాజెక్టు సైతం పాలేరు రిజర్వాయర్‌పై నిర్మించిందే. దీన్ని సీఎం కేసీఆర్ స్వయంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ద్వారా నాలుగు మండలాల పరిధిలోని 70 వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది.

పాలేరు నిండాలంటే కావాల్సిన నీరు: 0.7 టీఎంసీలు



పాలేరు.. పరవళ్లు

ఖమ్మం జిల్లాలోని 16 మండలాల పరిధి ఆయకట్టుకు జీవం



ఖమ్మం జిల్లా నుంచి వాకెపల్లి హన్మంతరెడ్డి :

పాలేరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఖమ్మం జిల్లాలోని 16 మండలాల ప్రజలకు జీవనాధారం. మత్స్యసంపదకు నెలవు. నాగార్జునసాగర్ ఎడమ కాలువను పాలేరుతోనే అనుసంధానం చేశారు. జిల్లాలో సాగర్ రెండో జోన్ ఇక్కడి నుంచే ప్రారంభమవుతుంది. ఖమ్మం నగర ప్రజలతోపాటు వందలాది గ్రామాల ప్రజల దాహార్తిని పాలేరు రిజర్వాయర్ తీరుస్తున్నది.

లక్షలాది ఎకరాలకు సాగునీరు




పాలేరు రిజర్వాయర్ నుంచి ఎడమ కాలువ ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. జిల్లాలో 16 మండలాల్లో 80 కిలోమీటర్ల మేర కాలువను నిర్మించారు. దీని ఆయకట్టు పరిధిలో 2.80 లక్షల ఎకరాల్లో వరి, మరో 3 లక్షల ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగవుతున్నాయి. పాలేరు పాతకాలువ ద్వారా కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో వరి, చెరకు పంటలకు నీరిస్తున్నారు.

గేట్లు ప్రత్యేకం



ఇక రిజర్వాయర్‌కు ఏర్పాటు చేసిన గేట్లు ప్రత్యేకం. రిజర్వాయర్ నిండితే దానికి ఎటువంటి ప్రమాదం లేకుండా వాటంతట అవే పడిపోయేలా ఫాలింగ్ గేట్లు అమర్చారు.

కొన్నాళ్లుగా కష్టాలు: సాగర్ ప్రాజెక్టుకు అనుసంధానంగా ఉన్న పాలేరు రిజర్వాయర్‌కు కొన్నేళ్లుగా సాగర్ జలాలు సకాలంలో చేరకపోవడంతో జిల్లాలోని సాగర్ ఆయకట్టు రైతాంగం ఇబ్బంది పడుతోంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగర్ పూర్తిస్థాయిలో నిండక పాలేరుకు నీళ్లు రావడం లేదు. దీంతో రబీకి క్రాప్ హాలీడే ప్రకటించిన సందర్భాలున్నాయి.





గాడి మే గంజాయ్..

- ఒడిశా నుంచి తెలుగు రాష్ట్రాలకు రవాణా
- రైళ్లలో నిరంతర తరలింపు
- రవాణాకు ప్రొఫెషనల్స్‌ను వినియోగిస్తున్న వైనం
- వరుస పట్టివేతలు.. నార్కొటిక్స్ విభాగం ఆరా!



కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి తరలిస్తూ వరంగల్ జీఆర్‌పీకి పట్టుబడిన ఒడిశాకు చెందిన గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు

> భువనేశ్వర్ నుంచి ముంబై వెళ్లే కోణార్క్, సంబల్‌పూర్, నాగావళి, లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు నిత్యం ప్రయాణిస్తున్నారు. సాధారణ ప్రయాణికుల తరహాలో రైళ్లలో ఎక్కుతూ ట్రావెల్ బ్యాగుల్లో కేజీల కొద్దీ గంజాయిని తరలిస్తున్నారు. ఒక్క ట్రిప్పు గంజాయి సరఫరా చేస్తే రూ.2 వేల నుంచి రూ.10 వేల వరకు ట్రాన్స్‌పోర్టర్లకు గంజాయి వ్యాపారులు ఇస్తున్నారు. దీంతో ఒడిశాలో ఈ తరహా ట్రాన్స్‌పోర్టర్లు ఎక్కువయ్యారు. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదన వస్తుండడంతో వరంగల్ నగరానికి చెందిన కొందరు కూడా ట్రాన్స్‌పోర్టర్ అవతారం ఎత్తారు.

గంజాయ్ ఎక్స్‌ప్రెస్..

ఇటీవల తెలంగాణ సర్కార్ గంజాయి, డ్రగ్స్ అక్రమ వ్యాపారంపై కన్నెర్ర చేయడంతో రైళ్లలో గంజాయి రవాణా చేస్తున్న వారు వరుసగా అరెస్టు అవుతున్నారు.



వరంగల్ నుంచి అలువాల సదాశివుడు:

మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం జోరుగా సాగుతోంది. హైదరాబాద్‌తోపాటు తెలుగు రాష్ట్రాల్లోని ద్వితీయ శ్రేణి పట్టణాలకు సైతం గంజాయి, డ్రగ్స్ వంటివి ఈజీగా చేరిపోతున్నాయి. ఇప్పటికే వేల సంఖ్యలో యువత మత్తుకు బానిస కావడంతో అక్రమార్కులు వ్యాపారాన్ని మరింత విస్తరిస్తున్నారు. అయితే ముఖ్యంగా ఒడిశా నుంచి నిత్యం వందల కేజీల గంజాయి తెలుగు రాష్ట్రాలకు చేరిపోతున్నట్టు ఇటీవల పట్టివేతలను చూస్తే తెలుస్తోంది. ఒడిశా రాష్ట్రంతోపాటు, ఆంధ్రప్రదేశ్ విశాఖ ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాల్లో పండించిన గంజాయి పంటను శుద్ధి చేసి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ముంబైలకు తరలిస్తున్నారు. ఒడిశా నుంచి విశాఖపట్నం, విజయవాడ, కాజీపేట మీదుగా వచ్చే రైళ్లలో గంజాయి రవాణా నిత్యకృత్యమైంది.

పెరుగుతున్న పట్టివేతలు: జనవరి నుంచి ఇప్పటివరకు 14 కేసులు నమోదవగా 386 కిలోల గంజాయి పట్టుపడింది. జూలైలో నాలుగు కేసుల్లో వంద కిలోలకుపైగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో గంజాయి పట్టుబడుతున్నందున ఈ మార్గం గుండా సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న రైళ్లలో తనిఖీలు నిర్వహిస్తే మేలు.

ఏసీ బోగీల్లోనూ..

గంజాయి రవాణా చేసే ట్రాన్స్‌పోర్టర్లు మొదట్లో జనరల్ బోగీల్లో ఎక్కువగా ప్రయాణించే వారు. జీఆర్‌పీ తనిఖీల్లోనూ జనరల్ బోగీల్లోనే గంజాయి ఆనవాళ్లు కనిపించేవి. కానీ గత కొద్ది రోజులుగా స్లీపర్‌క్లాస్, ఏసీ తరగతుల్లోనూ గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతుండటంతో రైల్వే వర్గాలు కలవరపడుతున్నాయి. తప్పని పరిస్థితిలో అన్ని బోగీల్లోనూ క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు.

'కోణార్క్'లో నిత్యం!

వరంగల్‌కు చెందిన గంజాయి ట్రాన్స్‌పోర్టర్లను విచారించడం ద్వారా రవాణా తీరుతెన్నులు వెలుగుచూశాయి. ఉత్తర, దక్షిణ భారతదేశానికి సెంటర్ పాయింట్‌గా కాజీపేట రైల్వే సబ్ డివిజన్ ఉంది. ఒడిశా, ఏపీ, తమిళనాడు రాష్ట్రాల మీదుగా నార్త్ ఇండియాకు వెళ్లే రైళ్లు ఈ మార్గం ద్వారానే వెళ్లాలి. దీంతో ఈ మార్గాన్నే గంజాయి స్మగ్లర్లు ఎన్నుకొని సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. ఈ మార్గంలో ఒడిశా నుంచి విజయవాడ, వరంగల్, హైదరాబాద్ మీదుగా ముంబై వెళ్లే రైళ్లలో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఒక్కటే ప్రతీరోజు ప్రయాణిస్తుంది. మిగిలిన రైళ్లు వీక్లీ, బైవీక్లీగా ఉన్నాయి. దీంతో స్మగ్లర్లు గంజాయి రవాణాకు కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను అధికంగా ఉపయోగించుకుంటున్నారు.

కుటుంబ సభ్యులుగా నటిస్తూ..



విశాఖపట్నం– విజయవాడ– కాజీపేట– బల్లార్షా రైల్వే మార్గం గంజాయి అక్రమ రవాణాకు కారిడార్‌గా మారింది. సాధారణ ప్రయాణికుల మాదిరిగా రైలెక్కి బ్యాగుల్లో గంజాయి సరఫరా చేస్తున్నారు. తరలించాల్సిన గంజాయి ఎక్కువగా ఉంటే స్త్రీ, పురుషులు కుటుంబ సభ్యుల్లా నటిస్తూ నాలుగైదు బ్యాగుల్లో తరలిస్తున్నారు. గంజాయి రవాణా వ్యవస్థీకృతం కావడంతో జీఆర్‌పీ సిబ్బంది విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఫలితంగా కోణార్క్‌లో నిత్యం ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతున్నారు.

గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు ఉపయోగిస్తున్న రైళ్లు : కోణార్క్, లోకమాన్య తిలక్, సంబల్‌పూర్, నాగావళి ఎక్స్‌ప్రెస్ రైళ్లు..

వెండితెర



వసుంధర : ఫిదా
భద్రాద్రి : అర్జున్‌రెడ్డి
ఓంకార్ : జయ జానకి నాయక
కేజేఆర్ : ఆనందో బ్రహ్మ

గణపయ్యకు విశేష పూజలు

వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా బుధవారం గణాధిపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద ప్రజలు, ప్రముఖులు పూజలు చేశారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

– భువనగిరిటౌన్/భూదాన్‌పోచంపల్లి/ భువనగిరిఅర్బన్/వలిగొండ



భువనగిరిటౌన్ : అన్నదానం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్



వలిగొండలో..



భూదాన్‌పోచంపల్లిలో..



శోభాయాత్రలో..

గుట్కా ప్యాకెట్ల పట్టివేత

భువనగిరిఅర్బన్ : నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న గుట్కా ప్యాకెట్లను బుధవారం పట్టణ పోలీసులు పట్టుకున్నారు. పట్టణ ఎస్‌ఐ విజయ్‌కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని అరుణ జనరల్ స్టోర్స్‌లో నిబంధలకు విరుద్ధంగా గుట్కా ప్యాకెట్లను విక్రయిస్తున్నాడు. దీంతో షాపులో అకస్మిక తనిఖీలు చేయడంతో రూ. 10 వేలు విలువ చేసే గుట్కా ప్యాకెట్లను గుర్తించినట్లు చెప్పారు. అనంతరం వాటిని స్వాధీనం చేసుకుని యాజమాని శ్రీహరిపై కేసునమోదు చేసినట్లు చెప్పారు.

పాముకాటుతో అస్వస్థత

వలిగొండ : మండలంలోని మొగిలిపాకకు చెందిన గంగధరి అంజమ్మ బుధవారం వ్యవసాయ క్షేత్రంలో పనులు నిర్వహిస్తుంది. ఈ క్రమంలో ఆమెను పాము కరిచింది. దీంతో అస్వస్థతకు గురికాగా ఆమెను 108లో భువనగిరి ఏరియా వైద్యశాలకు తరలించారు.

ట్రాక్టర్, బైక్ ఢీ..ఇద్దరికి గాయాలు

బొమ్మలరామారం : ట్రాక్టర్ బైక్ ఢీకోని ఇరువురికి గాయాలైన సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం తుక్కాపూర్ గ్రామానికి చెందిన సంపంగి వెంకటేష్, సురేష్‌లు బైక్‌పై తుర్కపల్లి మండలం మాధాపూర్ వెళ్లి వస్తున్నారు.కాగా రామస్వామి తండా సమీపంలో ఎడుమ వైపు మట్టి రోడ్డు నుంచి వస్తున్న ట్రాక్టర్ బైక్‌కు ఢీ కొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఈసీఐఎల్‌లో ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలోని శాంతినికేతన్ హైస్కూల్‌కు చెందిన 2009–10 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఏడేళ్ల తరువాత ఒకే వేదిక పై కలుసుకుని ఒకరి యోగక్షేమాలను ఒకరు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కె. దామోదర్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, లత, పవిత్ర, విద్యార్థులు కోట అజిత్‌రెడ్డి, శ్రీధర్, అంకం అమూల్య, నాగేశ్, మమత, అనూష, స్వాతి, భార్గవి, మౌనిక, యామిని, కల్పన, హారిక, సుభాషిణి, రాజు, ప్రశాంత్, రాజేందర్, శ్రీధర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



పార్టీ జెండా ఎగురవేస్తున్న శ్రీధర్‌రెడ్డి

తుర్కపల్లి : బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొంతిరి శ్రీధర్‌రెడ్డి తెలిపారు.బుధవారం మండలంలోని గంధమల్ల గ్రామంలో బీజేపీ జెండాను ఎగురవేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాటపెంటయ్య, భానోత్ చత్రునాయక్, రంగ రామగౌడ్,గుండ్ల గోపాల్, కొక్కొండ లక్ష్మీనారాయణ, నర్సింహాయాదవ్, బానోత్ నరేందర్‌నాయక్,నర్సింహ, కనకయ్య నాగేష్, వితాలచారి, సంజీవరెడ్డి, శ్రీనివాస్, నవీన్, నందుగౌడ్, యాదగిరి పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

బీబీనగర్ : మండలంలోని గోపగాని తండా, పెద్ద పలుగు, చిన్న పలుగు తండాలకు చెందిన 20మంది యువకులు బుధవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌రావు సమక్షంలో స్థానిక బీజేపీ కార్యాలయంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్యామ్ సుందర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మల్లేశ్, సుదర్శన్, నరేంధర్, నవీన్, గణేష్, సాయి పాల్గొన్నారు.

నిమజ్జనానికి ఇబ్బందులు కలుగకుండా చర్యలు

భువనగిరిటౌన్ : గణేష్ నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య అన్నారు. బుధవారం గణేష్ నిమజ్జనం కోసం పట్టణంలో పెద్ద చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పెద్ద చెరువు వద్ద వీధి దీపాలు,రోడ్డు ఫార్మేషన్, టెంట్లు, కుర్చీలు, మంచి నీటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ పడమటి జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలని నిరసనలు

భువనగిరిటౌన్ : సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదిన భువనగిరి బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని యూఎస్‌పీఎస్ నాయకులు మెతుకు సైదులు పిలుపునిచ్చారు. బుధవారం బైక్ ర్యాలీ సన్నాహక సమావేశంలో ఆయాన మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్.భాస్కర్, యాదయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

వలిగొండ : సెప్టెంబర్ 1న సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సామూహిక సెలవుకు టీపీయూఎస్ మద్దతు ప్రకటిస్తుందని ఆ శాఖ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బండారపు లింగాస్వామి తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం సీపీఎస్ ముఖ్యుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల అధ్యక్షులు మైసోళ్ల కిరణ్, ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మన్నెం నరేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, కుమారస్వామి, భిక్షమయ్య పాల్గొన్నారు. అలాగే తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సామూహిక సెలవుకు మద్దతు ప్రకటించింది. మద్దతు తెలిపిన వారిలో మల్లారెడ్డి, ప్రభావతి, రామకృష్ణారెడ్డి, మహేశ్వర్, స్వర్ణలత పాల్గొన్నారు.

తుర్కపల్లి : సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని వివిధ సంఘాల ఉపాధ్యాయ నాయకులు అన్నారు. బుధవారం మండలలో ఎమ్మార్సీ భవనంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కె.సోమయ్య, శశికాంత్, నాగిరెడ్డి,సుభాషిణి,వేణు, చౌహాన్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : సీపీఎస్ విధానాన్ని నిరసిస్తూ బుధవారం రెవెన్యూ ఉద్యోగులు ఒక్కరోజు సామూహిక సెలవు పెట్టి తమ నిరసన తెలియజేశారు. అనంతరం తహసీల్దార్ అశోక్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేంద్రప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రాజేశ్, జూనియర్ వీఆర్వోలు సురేందర్‌శర్మ, నళిని, రాములు, రాఘవేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలి



భూదాన్ పోచంపల్లి : ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఎంపీపీ సార సరస్వతీబాలయ్యగౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛభారత్ మిషన్, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రజాప్రతినిధులు, ఈజీఎస్, పంచాయతీకార్యదర్శులు, సమభావన సంఘాల అధ్యక్షులకు వర్క్‌షాపు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, ఎంపీడీఓ గుత్తా నరేందర్‌రెడ్డి, తహసీల్దార్ అశోక్‌రెడ్డి, మాధవి, శ్రీకాంత్‌రెడ్డి, హరినాయక్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ తిరుపతిరెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన స్వచ్ఛ భారత్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల సమన్వయ అధికారి కృష్ణప్రియ, జెడ్పీటీసీ జయమ్మ, ఎంపీడీఓ కృష్ణారెడ్డి, శ్రీశైలం, గీతారెడ్డి, ఏపీఓ కళావతి, రమణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

రేపటినుంచి మండలస్థాయి స్కూల్ గేమ్స్

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దేశ్‌ముఖిలోని విజ్ఞాన్ హైస్కూల్‌లో గురువారం, శుక్రవారం రెండురోజుల పాటు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు ఎంఈఓ రాజేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం అండర్–17, అండర్–14 విభాగంలో బాలురకు కబడ్డీ, వాలీబాల్, ఖో–ఖో, అథ్లెటిక్స్ పోటీలుంటాయని అన్నారు.

2న తెలంగాణ విమోచన యాత్ర

భువనగిరిఅర్బన్ : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ చేపట్టిన విమోచన యాత్ర వచ్చే నెల 2న భువనగిరిలో నిర్వహించడం జరుగుతుందని బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్ తెలిపారు. బుధవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన ఎస్సీ మోర్చా జిల్లా పార్టీ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో రావుల సత్తయ్య, భిక్షపతి, పరమేష్, రవి, సాగర్, అంజనేయులు పాల్గొన్నారు.

విమోచన యాత్రను విజయవంతం చేయాలి

వచ్చే నెల 1, 2వ తేదిలలో నిర్వహించే నిర్వహించే విమోచన యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు సూరకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం యువ మోర్చా నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కపిల్, శివాజి, శ్యామ్, శ్రీశైలం, లక్ష్మణ్, సంపత్, వినోద్ పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

వలిగొండ : సెప్టెంబర్ 7న జిల్లా కేంద్రంలో జరగనున్న ఏఐటీయూసీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలోయాదయ్య, కె.ఆంజనేయులు,రమేష్. రవీందర్, సొప్పరి వెంకటేశం పాల్గొన్నారు.

వెంకటేశ్వర కళాశాలలో ఫ్రెషర్స్ డే

వలిగొండ : మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. గత సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను దయా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ఎంపికైన కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రప్రసాద్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సురేష్‌రెడ్డి, మంగ్యానాయక్, సంగీత, మురళీ, సురేష్, స్వప్న, పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



కృష్ణమూర్తి
అంశం : హరితహారం
ఏపీఓ, భువనగిరి

భువనగిరిఅర్బన్

ప్రశ్న: హరితహారంలో భాగంగా మండలంలో ఎన్ని మొక్కలు నాటారు?
జవాబు: మండలంలో మొత్తం 5లక్షల వరకు మొక్కలు నాటాం.
ప్రశ్న: ఉపాధి హామీలో ఎన్ని మొక్కలు నాటారు?
జవాబు: ఉపాధి హామీలో భాగంగా 3లక్షల మొక్కలను నాటడం జరిగింది.
ప్రశ్న: మండలంలో ఎన్ని ప్లాంటేషన్‌లు ఏర్పాటు చేశారు?
జవాబు: మండలంలో కొత్తగా 15గ్రామాల్లో 15ప్లాంటేషన్‌లను ఏర్పాటు చేశాం.
ప్రశ్న: రైతుల పొలాల్లో ఎన్ని మొక్కలు నాటారు?
జవాబు: రైతుల పొలాల్లో 1.10లక్షల మొక్కలను నాటాం. ఇందులో టేకుతోపాటు ఇతర మొక్కలు ఉన్నాయి.

‘మార్తాండ సూర్యాలయం’ నిర్మాత ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ‘కవిరాజ మార్గం’ను అమోఘవర్షుడు ఏ భాషలో రాశాడు?
1) బెంగాలీ 2) సంస్కృతం
3) కన్నడం 4) మరాఠీ

2. ‘దిల్వారా జైనాలయం’ ఎక్కడ ఉంది?
1) రాజస్థాన్ 2) గుజరాత్
3) బెంగాల్ 4) కర్ణాటక

3. కాలచూరుల (హైహయులు) రాజధాని?
1) కనోజ్ 2) త్రిపురి
3) మౌంట్ అబూ 4) ఢిల్లీ

4. గహద్వాల చంద్రదేవుడు విధించిన ప్రత్యేక పన్ను ఏది?
1) పురిటి సుంకం 2) గణాచారి సుంకం
3) పొయ్యి సుంకం
4) తురుష్క దండన సుంకం

5. కింది వాటిలో చాంద్‌బర్దాయ్ హిందీలో రాసిన గ్రంథం?
1) పృథ్వీరాజ్ రాశో 2) రాజస్థాన్ కథావళి
3) నైషధ చరిత్ర 4) శిశుపాల వధ

6. మధ్యప్రదేశ్‌లోని ఖజురహో దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?
1) సోలంకీలు 2) చౌహాన్‌లు
3) చందేలులు 4) గహద్వాలులు

7. కింది వాటిలో సరైన జత ఏది?
1) విక్రమశిల విశ్వవిద్యాలయం – ధర్మపాలుడు
2) సోమనాథ దేవాలయం – ప్రభాస్ పఠాన్
3) మిహిర భోజుడు – ప్రతీహార వంశం
4) పైవన్నీ సరైనవే

8. మిహిరభోజుని ఆస్థానాన్ని సందర్శించిన అరబ్బు యాత్రీకుడు ఎవరు?
1) సులేమాన్ 2) అబ్దుల్ రజాక్
3) ఫిరదౌసి 4) లేన్‌పూల్

9. జతపరచండి.

రాజవంశం	రాజధాని
i) చౌహాన్‌లు	a) అన్హిల్‌వాడ్
ii) పరమారులు	b) ఖజురహో
iii) సోలంకీలు	c) గౌర్
iv) చందేలులు	d) ధారానగరం
v) సేన	e) అజ్మీర్

1) i-a, ii-b, iii-c, iv-d, v-e
2) i-e, ii-d, iii-a, iv-b, v-c
3) i-a, ii-d, iii-c, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

10. పృథ్వీరాజ్ చౌహాన్ వివాహమాడిన గహద్వాల జయచంద్రుడి కుమార్తె ఎవరు?
1) శీలమహాదేవి 2) సంయుక్త
3) మాచల్దేవి 4) పద్మిని

11. మొదటి తరైన్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
1) క్రీ.శ. 1191 2) క్రీ.శ. 1192
3) క్రీ.శ. 1193 4) క్రీ.శ. 1194

12. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కల్నల్ టాడ్ – రాజస్థాన్ కథావళి
2) షానామా – ఫిరదౌసి
3) జగన్నాథాలయం – భువనేశ్వర్
4) హిందూ జాతీయ వీరుడు – పృథ్వీరాజ్ చౌహాన్

13. చందేవార్ యుద్ధ విజేత ఎవరు?
1) గజనీ మహమ్మద్
2) మహమ్మద్ ఘోరి
3) పృథ్వీరాజ్ చౌహాన్ 4) జయచంద్రుడు

14. ‘ముంజేశ్వర’ చెరువు ఎక్కడ నిర్మించారు?
1) ధారానగరం 2) ఢిల్లీ
3) అజ్మీర్ 4) జోధ్‌పూర్

15. తమ శీల సంరక్షణకు రాజపుత్ర స్త్రీలు ఆత్మహత్య చేసుకోవడాన్ని ఏమంటారు?
1) జనానా 2) జిజియా
3) జౌహార్ 4) సల్లేఖన

16. ‘సమరాంగణ సూత్రధార’ గ్రంథాన్ని పరమార భోజుడు ఏ అంశాలపై రాశాడు?
1) వాస్తు అంశాలు 2) రాజనీతి అంశాలు
3) యోగా అంశాలు
4) అలంకారశాస్త్ర అంశాలు

17. ‘పంచరత్నాలు’ అనే కవులను పోషించిన వారెవరు?
1) మొదటి భీమరాజు 2) లక్ష్మణసేనుడు
3) విజయసేనుడు 4) జయసింహుడు

18. కింది వాటిలో గాంగయ నరసింహదేవుడు నిర్మించిన నిర్మాణం ఏది?
1) సూర్యాలయం (మెంఢోరా)
2) సూర్యాలయం (అల్మోరా)
3) సూర్యాలయం (కోణార్క్)
4) కైలాసనాథాలయం (ఎల్లోరా)

19. టిబెట్‌లో అతిశదీపాంకరుడు ప్రచారం చేసిన బౌద్ధమత శాఖ ఏది?
1) మహాయానం 2) హీనయానం
3) తాంత్రికయానం 4) వజ్రయానం

20. ‘జ్ఞానమే మోక్షానికి మార్గం’ అని ప్రబోధించిందెవరు?
1) ఆదిశంకరాచార్యులు
2) రామానుజాచార్యులు
3) మధ్వాచార్యులు 4) వల్లభాచార్యులు

21. ‘ప్రతీహారులు’ అంటే..?
1) శిల్పులు 2) వ్యాపారులు
3) నావికులు 4) ద్వార పాలకులు

22. త్రైపాక్షిక పోరాటం రాష్ట్రకూట, పాల, ప్రతిహార రాజ్యాల మధ్య ఏ భూభాగం కోసం జరిగింది?
1) రాయచూర్ 2) కనోజ్
3) ఢిల్లీ 4) నవద్వీపం

23. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కందరీయ మహాదేవాలయం – ఖజురహో
2) గిరిజాదేవి శక్తి పీఠం – కటక్
3) ఉడిపి – కర్ణాటక
4) విఠలాలయం – హంపీ

24. ‘రాజతరంగిణి’ గ్రంథం ఎవరికి సంబంధించింది?
1) కశ్మీర్ రాజులు 2) సేన రాజులు
3) సోలంకీలు 4) పరమారులు

25. ‘భారత చరిత్ర పితామహుడు’ ఎవరు?
1) చాంద్‌బర్దాయ్ 2) జె.ఎన్. సర్కార్
3) కల్హణుడు
4) మామిడిపూడి వెంకటరంగయ్య

26. పృథ్వీరాజ్ చౌహాన్ (మూడో పృథ్వీరాజ్) రాణి సంయుక్తను ఏ విధమైన వివాహం చేసుకున్నాడు?
1) స్వయంవర వివాహం
2) రాక్షస వివాహం 3) బ్రహ్మ వివాహం
4) ప్రజాపత్య వివాహం



27. మహమ్మద్ బీన్ ఖాసీం సైన్యాలను ఎదుర్కొన్న దాహిర్ రాజు భార్య పేరు?
1) రాణీబాయి 2) పరిమళదేవి
3) సూరజ్‌దేవి 4) రాణి పద్మిని

28. అరబ్బులు హిందువులు, బౌద్ధులు ఇతర పాలితులను ఏమని వ్యవహరించారు?
1) జిమ్మీలు 2) తైవైఫ్‌లు
3) కాఫిర్‌లు 4) మ్లేచ్ఛులు

29. గజనీ మహమ్మద్ ధ్వంసం చేసిన శ్రీ చక్రస్వామి ఆలయం ఎక్కడ ఉంది?
1) కనోజ్ 2) మధుర
3) ముల్తాన్ 4) స్థానేశ్వరం

30. సోమనాథ్ దేవాలయాన్ని గజనీ మహమ్మద్ ఎప్పుడు ధ్వంసం చేసాడు?
1) క్రీ.శ. 1020 2) క్రీ.శ. 1022
3) క్రీ.శ. 1023 4) క్రీ.శ. 1025

31. కింది వాటిలో సరైంది ఏది?
1) కితాబ్-ఉల్-యామ్ని గ్రంథం – ఉత్బి
2) కితాబ్-ఉల్-హింద్ గ్రంథం – అల్‌బెరూనీ
3) బహ్మన్‌నామా గ్రంథం – అజారీ
4) పైవన్నీ సరైనవే

32. గజనీ మహమ్మద్ దండయాత్రను తొలిసారి ఎదుర్కొన్న హింద్‌షాహీ రాజు ఎవరు?
1) జయపాలుడు 2) ఆనందపాలుడు
3) త్రిలోచనపాలుడు 4) భీమపాలుడు

33. ఖజురహోలోని దేవాలయాలను ఏ శైలిలో నిర్మించారు?
1) ఇండో–గ్రీక్ 2) ఇండో–ఆర్యన్
3) ద్రావిడ 4) గోథిక్

34. జతపరచండి.

i) జయనకుడు	a) కుమారపాల చరిత్ర
ii) రాజశేఖరుడు	b) మాలతీ మాధవం
iii) హేమచంద్రుడు	c) ప్రబోధ చంద్రోదయం
iv) భవభూతి	d) పృథ్వీరాజ విజయం
v) ఆనందవర్ధనుడు	e) కర్పూర మంజరీ

1) i-e, ii-a, iii-d, iv-c, v-b
2) i-c, ii-e, iii-b, iv-a, v-d
3) i-d, ii-e, iii-a, iv-b ,v-c
4) i-b, ii-c, iii-a, iv-e, v-d

35. కశ్మీర్‌లోని ‘మార్తాండ సూర్యాలయం’ నిర్మాత ఎవరు?
1) హరిసింగ్
2) లలితాదిత్య ముక్తాపీడుడు
3) బాలాదిత్య 4) జయపాలుడు

36. ‘శిలా నిర్మిత సుందరనగరం’ అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) భగత్‌పూర్
3) జైపూర్ 4) జోధ్‌పూర్

37. ‘ఖండన ఖండఖాద్యం’ గ్రంథకర్త ఎవరు?
1) శ్రీహర్షుడు 2) దండి
3) పద్మగుప్తుడు 4) కల్హణుడు

38. ప్రతీహారులు తాము ఎవరి సంతతికి చెందిన వాళ్లమని చెప్పుకొన్నారు?
1) ఇంద్రుడు 2) లక్ష్మణుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

39. విద్యాధరుడు అనే రాజు ఏ వంశానికి చెందినవాడు?
1) ఛంధేల 2) సోలంకీ
3) పాల 4) పరమార

40. ‘అరబ్బుల సింధూపై దండయాత్ర ఫలితం లేని విజయం’ అని అన్నదెవరు?
1) జె.ఎన్. సర్కార్
2) రాధాకుముద్ ముఖర్జీ
3) లేన్‌పూల్ 4) వి.ఎ. స్మిత్

41. హర్షుడి పాలనాకాలం ఏది?
1) క్రీ.శ. 606 - 647
2) క్రీ.శ. 606 - 656
3) క్రీ.శ. 606 - 666
4) క్రీ.శ. 600 - 647

42. ‘సూర్య శతకం’ రాసిందెవరు?
1) బాణుడు 2) మతంగ దివాకరుడు
3) భర్తృహరి 4) మయూరుడు

43. కింది వాటిలో సరికాని జత?
1) యాత్రికుల్లో యువరాజు – హుయాన్‌త్సాంగ్
2) మహామోక్ష పరిషత్ – స్థానేశ్వరం
3) నలంద విశ్వవిదాలయం – రాజ్‌గిర్
4) కాదంబరి గ్రంథం – బాణుడు

44. హర్షుడి తొలి రాజధాని ఏది?
1) కనోజ్ 2) ఉజ్జయిని
3) శ్రీనగర్ 4) స్థానేశ్వరం

45. కింది వాటిలో హుయాన్‌త్సాంగ్ రచన ఏది?
1) నేచురల్ హిస్టరీ 2) ది ట్రావెల్స్
3) సి–యూ–కి 4) ఫో–కో–కి

46. ‘సకలోత్తరాపథేశ్వరుడు’ అనేది ఎవరి బిరుదు?
1) భాస్కర వర్మ 2) రెండో పులకేశి
3) రెండో ధ్రువసేనుడు 4) హర్షుడు

47. హర్షుడి వంశం ఏది?
1) పుష్యభూతి 2) పశ్చిమ చాళుక్య
3) ప్రతీహార 4) గహద్వాల

48. కింది వాటిలో హర్షుడి రచన కానిది ఏది?
1) నాగానందం 2) చండీ శతకం
3) రత్నావళి 4) ప్రియదర్శిక

49. రెండో పులకేశి, హర్షుడి రాజ్యాల సరిహద్దుగా ఉన్న నది ఏది?
1) యమున 2) గోమతి
3) నర్మద 4) కావేరి

50. ‘రాజశ్రీ’ ఎవరు?
1) హర్షుడి తల్లి 2) హర్షుడి కుమార్తె
3) హర్షుడి సోదరి 4) హర్షుడి పినతల్లి

51. కింది వాటిలో సరైన జత ఏది?
1) మహామోక్ష పరిషత్ – ఐదేళ్లకోసారి
2) ప్రభాకర వర్ధనుడు – హూణ హరిణ కేసరి
3) గృహవర్మ – మౌఖరి వంశం
4) పైవన్నీ సరైనవే

52. జతపరచండి.
పదజాలం
i) రాజస్తానీయ
ii) మహాబలాధీకృత
iii) భాండాగారాధీకృత
iv) తుల్యమేయ
v) ధ్రువాధికరణ
అర్థం
a) కోశాధికారి
b) అమ్మకం పన్ను
c) పన్ను వసూలు చేసే అధికారి
d) సేనాపతి
e) విదేశీ వ్యవహారాలు
1) i-e, ii-d, iii-c, iv-b, v-a
2) i-e, ii-b, iii-c, iv-d, v-a
3) i-c, ii-d, iii-a, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

53. సి–యూకి గ్రంథం ప్రకారం, క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతీయులు ఏం తినరని పేర్కొన్నారు?
1) ఉల్లి, వెల్లుల్లి
2) మిరపకాయ, కందిపప్పు
3) అల్లం, మెంతులు
4) పెసరపప్పు, మినప పప్పు

54. కనోజ్‌లో జరిగిన సర్వమత మహాసభ అధ్యక్షుడెవరు?
1) భాస్కర వర్మ 2) హుయాన్‌త్సాంగ్
3) తాయిసుంగ్ 4) గౌడశశాంకుడు

55. ‘దానధర్మ క్షేత్రం’ అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?
1) కనోజ్ 2) అజ్మీర్
3) ప్రయాగ 4) శ్రీనగర్

56. హర్షుడి తండ్రి ఎవరు?
1) ఆదిత్య వర్ధనుడు 2) రాజ్య వర్ధనుడు
3) ప్రభాకర వర్ధనుడు
4) భాస్కర వర్మ

57. కింది వాటిలో సరైన జత ఏది?
1) యశోమతీదేవి – హర్షుడి తల్లి
2) కామరూప – అసోం
3) సోమోద్భవ – నర్మదా నది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 3	2) 1	3) 2	4) 4	5) 1
6) 3	7) 4	8) 1	9) 2	10) 2
11) 1	12) 3	13) 2	14) 1	15) 3
16) 1	17) 2	18) 3	19) 4	20) 2
21) 4	22) 2	23) 2	24) 1	25) 3
26) 2	27) 1	28) 1	29) 4	30) 4
31) 4	32) 1	33) 2	34) 3	35) 2
36) 4	37) 1	38) 2	39) 1	40) 3
41) 1	42) 4	43) 2	44) 4	45) 3
46) 4	47) 1	48) 2	49) 3	50) 3
51) 4	52) 4	53) 1	54) 2	55) 3
56) 3	57) 4			

మౌలికాంశాలపై పట్టు సాధిస్తే సమాధానాలు సులువే!



సూర సత్యనారాయణ
ప్రిన్సిపల్, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, శేరిలింగంపల్లి.

'నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)ని సమర్థంగా అమలు చేసేలా పదో తరగతి జీవ శాస్త్రంలో అధ్యాయాలను పొందుపర్చారు. విద్యార్థులు ప్రతి పాఠ్య భాగంలోని మౌలికాంశాలపై పట్టు సాధిస్తే, ప్రశ్నలను ఏ రూపంలో ఇచ్చినా సులభంగా సమాధానాలు రాయొచ్చు.

పదో తరగతి బయాలజీ ప్రత్యేకం

అధ్యాయాల విశ్లేషణ

జీవశాస్త్రంలో మొత్తం పది అధ్యాయాలున్నాయి. అవి

1) పోషణ – ఆహార సరఫరా వ్యవస్థ
2) శ్వాసక్రియ – శక్తి ఉత్పాదక వ్యవస్థ
3) ప్రసరణ – పదార్థ రవాణా వ్యవస్థ
4) విసర్జన – వ్యర్థాల తొలగింపు వ్యవస్థ
5) నియంత్రణ – సమన్వయ వ్యవస్థ
6) ప్రత్యుత్పత్తి – పునరుత్పాదక వ్యవస్థ
7) జీవక్రియలో సమన్వయం
8) అనువంశికత
9) మన పర్యావరణం – మన బాధ్యత
10) సహజ వనరులు

సీసీఈ విధానంలో అధ్యాయాల వారీగా వెయిటేజీ ఉండదు. పబ్లిక్ పరీక్షల్లో విద్యా ప్రమాణాలకు మాత్రమే వెయిటేజీ ఉంటుంది.

విద్యా ప్రమాణాలు

విద్యా ప్రమాణాలు	వెయిటేజీ	మార్కులు
విషయావగాహన	40%	16
ప్రశ్నించడం, పరికల్పన చేయడం	10%	04
ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు	15%	06
సమాచార సేకరణ, నైపుణ్యాలు, ప్రాజెక్ట్ పనులు	15%	06
బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడం	10%	04
అభినందించడం, సౌందర్యాత్మక స్పృహ కలిగి ఉండటం, విలువలు పాటించడం, నిజ జీవిత వినియోగం, జీవ వైవిధ్యంపై సానుభూతి కలిగి ఉండటం	10%	04
మొత్తం	100%	40

- విద్యార్థులు విద్యా ప్రమాణాల వారీగా వెయిటేజీని దృష్టిలో ఉంచుకొని పాఠ్యాంశాలను అధ్యయనం చేయాలి.
- ప్రతి పాఠం చివర ఇచ్చిన కీలక పదాలను నిర్వచన రూపంలో చదవాలి.
- ప్రతి టాపిక్‌ను మైండ్ మ్యాపింగ్ విధానంలో చదివితే బాగా గుర్తుంటుంది.
- ప్రతి యూనిట్‌ను క్షుణ్నంగా చదవాలి, బట్టీపట్టే విధానాన్ని పూర్తిగా మానుకోవాలి.
- ప్రయోగాలు సొంతంగా చేయాలి. వాటికి సంబంధించిన అంశాలను తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులతో చర్చించి వివరంగా నమోదు చేసుకోవాలి.
- ప్రతి పాఠం చివర ఉన్న ప్రశ్నలను మాదిరి ప్రశ్నలుగా తీసుకొని అధ్యయనం చేయాలి.
- ఫ్లో చార్టులు, రేఖా చిత్రాలు, పటాలు, సరిపోల్చుకునే టేబుళ్లు, ప్యాసేజీలకు సంబంధించినవి బాగా సాధన చేయాలి.
- పాఠ్యాంశంలోని విషయాల ఆధారంగా సొంతంగా నోట్స్ రూపొందించుకోవాలి.
- పాఠంలో ఇచ్చిన విషయాల గురించి ఆలోచించాలి, చర్చించాలి. ఆ విషయాలను నిత్య జీవిత అంశాలతో అన్వయించుకుంటూ చదవాలి.
- పాఠ్య పుస్తకంలోని సమాచారంతోపాటు గ్రంథాలయం, ప్రయోగశాల, ఇంటర్నెట్, క్షేత్ర పర్యటనలు, వృత్తి నిపుణులను కలవడం ద్వారా కావాల్సినంత సమాచారాన్ని సేకరించాలి.
- మూల్యాంకనానికి సంబంధించి నిర్దిష్ట నమూనాలో 'కీ' ఉండదు. కాబట్టి ప్రశ్నకు సంబంధించిన జవాబులు కచ్చితంగా ఇలానే రాయాలి అనే నియమం లేదు. అందువల్ల విద్యార్థులు స్వేచ్ఛగా, విశ్లేషణాత్మకంగా జవాబులు రాయొచ్చు.

ప్రశ్నపత్రం - ప్రశ్నల సరళి

టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో జీవశాస్త్ర ప్రశ్నపత్రం 40 మార్కులకు ఉంటుంది. సమయం 2 గంటల 45 నిమిషాలు. ప్రశ్నపత్రం చదవడానికి 15 నిమిషాల సమయాన్ని అదనంగా ఇస్తున్నారు.

సెక్షన్-1

క్రమసంఖ్య 1 నుంచి 4 వరకు వ్యాస రూప ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు 4 మార్కులు 4×4=16. ఈ నాలుగు ప్రశ్నలకు ఇంటర్నల్ చాయిస్ ఉంటుంది.

సెక్షన్-2

క్రమసంఖ్య 5 నుంచి 10 వరకు స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. వీటికి నాలుగు లేదా ఐదు వాక్యాల్లో జవాబులు రాయాలి. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు 2×6=12 వీటికి చాయిస్ ఉండదు.

సెక్షన్-3

క్రమ సంఖ్య 11 నుంచి 17 వరకు అతి స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. ప్రతి ప్రశ్నకు 1 మార్కు 1×7=7. ఈ ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో సమాధానాలు రాయాలి.

సెక్షన్-4

క్రమసంఖ్య 18 నుంచి 27 వరకు బహుళైచ్ఛిక సమాధాన తరహా (మల్టిపుల్ చాయిస్) ప్రశ్నలుంటాయి. ఒక్కో ప్రశ్నకు అరమార్కు కేటాయించారు. ½×10=5.

పరీక్ష విధానం - ఉత్తీర్ణత లక్ష్యం

వార్షిక పబ్లిక్ పరీక్షల్లో భౌతిక, రసాయన శాస్త్రం 40 మార్కులకు, జీవశాస్త్రం 40 మార్కులకు ఉంటాయి. రెండు పేపర్లు కలిపి 80 మార్కుల్లో ప్రతి విద్యార్థి కనీసం 28 మార్కులు (35 శాతం) సాధిస్తే ఉత్తీర్ణులుగా పరిగణిస్తారు.

నిర్మాణాత్మక మూల్యాంకనం

భౌతిక రసాయన, జీవశాస్త్రాలకు సంబంధించి 20 మార్కులను నిర్మాణాత్మక మూల్యాంకనానికి (Formative Assessment) కేటాయించారు. ఈ నిర్మాణాత్మక మూల్యాంకనంలో కనీస మార్కులు సాధించాలనే నియమం లేదు.

The validity of the GST registration?



K
Director,
DBS, Hyderabad

M

B POs, Clerks Special

1 . man maThe Banking Ombudsman may reject a complaint at any stage if it appears to him that a complaint made to him ____:
a) If the Compensation sought from the Banking Ombudsman is beyond Rs. 20 lakh
b) If it requires consideration of elaborate documentary and oral evidence
c) If the proceedings before the Banking Ombudsman are not appropriate for adjudication of such complaint
d) If the complaint is without any sufficient cause
e) All the above

2 . ing set uWho among the following set up the Credit Guarantee Fund Trust for Micro and Small Enterprises (CGTMSE)?
a) GOI b) Ministry of MSME
c) SIDBI d) a & c
e) Reserve Bank of India

3 . wing caWho among the following can issue Commercial Paper(CP)?
a) Corporates
b) Primary Dealers
c) All India Financial Institutions
d) a, b, & c e) a & b only

4 . d balanceAs per the latest audited balance sheet, If the tangible net worth of the company is not less than ______ crore, then the corporate would be eligible to issue CP.
a) 4 b) 3 c) 2
d) 5 e) None of these

5 . unt nCompensation amount not exceeding Rs. _____ lakh to the complainant for mental agony and harassment may be awarded by Banking Ombudsman.
a) 1 b) 2 c) 3
d) 5 e) None of these

6 . PriorityAs per Priority Sector guidelines Which of the following categories are there?
a) Export Credit b) Agriculture
c) Social Infrastructure
d) Renewable Energy
e) All of these

7 . 500 wWho among the following have ' five bleed lines on left and right in raised print'. Similarly how many bleed lines are there on the left and right in Rs. 2000 currency note?
a) 3 b) 4 c) 6 d) 7 e) 8

8 . forms aWhich of the following forms are used for Acknowledgement of registration for GST?
a) Form GSTR -1
b) Form GSTR -2
c) Form GST REG-02
d) Form GST REG
e) None of these

9 . N CARD the fourth letter in PAN CARD 'P' denotes _____:
a) Company b) Firm
c) Person d) Trust
e) HUF

10 registration certificate is: The validity of the GST registration certificate is:
a) One year b) Two years
c) Five years
d) Valid till it is canceled
e) None of these

11 nsUnion CIBIL is located in _________ :
a) Chennai b) Kolkatta
c) Mumbai d) Bengaluru

12 a Non-Banking Finance Company should be Rs.______ to get the NBFC license from RBI.
a) 100 Lakh b) 150 Lakh
c) 200 Lakh d) 250 Lakh
e) None of these

13 ds for:
a) Residential b) Recoverable
c) Resident d) Residual
e) None of these

14 our-year business plan embarked by the Government of India for providing rural infrastructure in the areas of:
a) Irrigation & water supply
b) Electrification c) Housing
d) Telecommunication & connectivity
e) All the above

15
a) National & International Exchange of India
b) National Internet Exchange of India
c) National Inter Exchange Interest
d) None of the above
e) National Industrial Exchange of India

16 f the US Federal Reserve is:
a) Alan Greenspan
b) Gordon Brown
c) Janet Yellen d) George Bush
e) Ben Bernanke

17 orporation India's IT initiative for setting up IT kiosks in rural areas is named:
a) Aadhar b) Saksham
c) Swadhan d) Shakthi
e) Pradhan


18 rdinance amending the Securities Contracts (Regulation) Act, 1956 deals with:
a) Operations of foreign mutual funds in India
b) Rules and regulations for issue of different securities in the capital market
c) Compulsory corporatisation of stock exchanges to bring about transparency and efficiency in their operations
d) Process of converting paper based securities into electronic form
e) Only a & b

K

1) e	2) d	3) d	4) a
5) a	6) e	7) d	8) c
9) c	10) d	11)	12)
13) c	14) e	15) b	16) c
17) b	18) c		

గుర్తించండి

raft
hike
kiwi
branch
sweater
teacher
lolipop
log



b	p	b	i	h	t	h	b	b
r	g	r	k	w	n	i	w	r
e	l	a	z	m	f	k	j	a
h	o	n	a	v	o	e	o	f
c	g	c	p	b	n	u	p	t
a	v	h	j	g	q	z	t	u
e	c	n	z	t	i	w	i	k
t	r	e	t	a	e	w	s	t
i	l	o	l	i	p	o	p	j

పైన ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

దారి కనుక్కోండి

తన స్నేహితులతో కలిసి వచ్చిన వంకాయ తప్పిపోయింది. తన స్నేహితుల వెళ్లడానికి దారి చూపిస్తారా?



నాన్నా చెప్పవా?

పెంగ్విన్లు సముద్రంలో ఎలా ఉండగలుగుతాయి?




మన భూగోళం మీద, మంచుతో నిండిన అంటార్కిటికా ప్రాంతంలో నివసించే పెంగ్విన్లు అద్భుతమైన డైవర్లనీ, గజఈతగాళ్ళనీ వర్ణించ వచ్చు. ఇవి సముద్రంలో 500 మీటర్ల లోతు దాకా వెళ్లడమే కాకుండా, పైకి రాకుండా సుమారు 15 నిమిషాల దాకా నీటిలోపల ఉండ గల్గుతాయి. ఇందుకు ఒక ముఖ్య కారణమే ఉంది లెండి.

పెంగ్విన్ల శరీర ఉష్ణోగ్రత సాధారణంగా 38 డిగ్రీల సెల్సియస్ వుంటుంది. అయితే ఇవి సముద్రం లోపలికి దిగాక వాటి ఉష్ణోగ్రత 11 డిగ్రీలకు పడిపోతుంది. దాంతో వాటి శరీరం లోపలి కణజాలాలన్నీ తమ తమ జీవన చర్యల వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి అవసరమైన ఆమ్లజని వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి ఆవసరమైన ఆక్సిజన్ కూడా గణనీయంగా తగ్గిపోతుందన్నమాట. ఈ కారణంగా అవి అంతకు ముందు పీల్చుకున్న గాలిలోని ఆక్సిజన్ సాయంతో సుమారు 15 నిమిషాల దాకా నీటి లోపల ఉండగల్గుతాయి.


ఒకవేళ సముద్రం లోపలికి వెళ్ళాక వాటి శరీర ఉష్ణోగ్రత పడిపోయి తద్వారా జీవన చర్యలు మందగించకుండా ఉన్నట్లయితే పెంగ్విన్లు అంతసేపు నీటిలో ఉండటం అసాధ్యమవు తుంది. ఎందుకంటే వాటి శరీరానికి.... పావుగంట సేపు బతికేందుకు కావలసిన ఆక్సిజన్‌ని తమలో నిలుపుకోగలిగే సామర్థ్యం వుండదు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 8 తేడాలను గుర్తించండి



నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో ఈ జంతువు అసలు నీడ ఏదో గుర్తించండి



కనుక్కోండి



ఔరా!


డచ్ దేశస్తులు ఏడాదికి సగటున వెయ్యి కిలోమీటర్లు ప్రయాణిస్తారు




ప్రపంచ దేశాలతో పోల్చినపుడు చైనాలో ఉరిశిక్షలు 4 రెట్లు అధికం



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



ఎరువుల దుకాణాల్లో ఈ-పాస్

- అక్రమాలకు చెక్ పెట్టేందుకు నూతన విధానం
- నేటినుంచి అమలు చేయాలని నిర్ణయం
- షాపుల నిర్వాహకులకు, పరపతి సంఘాల సభ్యులకు శిక్షణ పూర్తి
- రైతులకు పక్కాగా అందనున్న ఎరువులు, రాయితీ
- జిల్లాకు పీఓఎస్ మిషన్ల రాకలో జాప్యం



ఫర్టిలైజర్ షాప్‌లో నిల్వ చేసిన ఎరువులు (ఫైల్)

యాదగిరిగుట్ట (ఆలేరు) :

అక్రమాలకు చెక్ పెట్టేందుకు అన్ని ఎరువుల దుకాణాల్లో గురువారం నుంచి ఈ-పాస్ విధానం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ అనుసంధానంతో ఆన్‌లైన్ విధానంలో విక్రయాలు జరిపేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరింది.

వాన కాలం సీజన్ ప్రారంభం జూన్‌లో నుంచే ఈ విధానం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ-పాస్ యంత్రాలు అందరికీ రాని కారణంగా అమలు వాయిదా పడింది. దీంతో ఎరువుల దుకాణదారులు పాత పద్ధతిలోనే విక్రయాలు జరుపుతున్నారు. పాత విధానంలో రాయితీ ఎరువులు పక్కదారి పట్టి అనేక అక్రమాలు జరిగే అవకాశం ఉండడంతో ప్రభుత్వం ఇకపై గట్టి చర్యలు తీసుకోవాలనుకుంది. యాసంగి ప్రారంభం కావడంతో ఇకపై ఈ-పాస్ విధానం పక్కాగా అమలు చేయాలని ఆదేశించింది.

జిల్లాలో ఇలా..

యాదాద్రి భువనగిరి జిల్లాలో 2 లక్షల 10వేల మంది ఉండగా.. 2లక్షల 50 ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేస్తున్నారు. జిల్లాలో మొత్తం 90 ఎరువుల దుకాణాలు ఉన్నాయి. ఏటా రబీ, ఖరీఫ్ సీజన్లలో జిల్లా వ్యాప్తంగా సుమారుగా 3,24,500 మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులు వినియోగిస్తున్నట్టు సమాచారం. గత రబీ సీజన్‌లో సుమారుగా 1,58,773 మెట్రిక్ టన్నుల ఎరువులను విక్రయించినట్టు అధికారులు చెబుతున్నారు. డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు, యూరియా, పొటాష్, సూపర్ ఫాస్పేట్‌ను వివిధ పంటలకు రైతులు వినియోగిస్తున్నారు.

శిక్షణ పూర్తయ్యింది



ఈ-పాస్ విధానంపై వివిధ ఎరువుల దుకాణదారులకు, పరపతి సంఘాలకు శిక్షణ కల్పించాం. ఇంకా జిల్లాకు పీఓఎస్ మిషన్లు రాలేదు. యంత్రాలు రాగానే ఆయా దుకాణ దారులకు అందజేస్తాం. ఈ-పాస్ విధానంతో ఎలాంటి అక్రమాలకు తావుం డదు. రైతులకు న్యాయంగా ఎరువులు అందుతాయి. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలో ఏలాంటి అక్రమాలు ఉండవు.

-హరినాథ్‌బాబు, జిల్లా వ్యవసాయాధికారి

రాయితీ పక్కదారి పట్టకుండా...

ఈ-పాస్ విధానంతో రాయితీ పక్కదారి పట్టకుండా ఉండాలంటే ఇది తప్పనిసరని కేంద్రం భావించింది. గతంలో ఎరువుల అమ్మకాలకు సంబంధించి ఆయా కంపెనీలపై ఆధారపడాల్సి వచ్చేది. ఈ విధానంలో అనేక అక్రమాలు జరిగి రూ.కోట్ల రాయితీలు పక్కదారి పడుతున్నట్టు గుర్తించింది. అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం రైతుల ఆధార్, కిసాన్ కార్డు, పట్టదారు పాస్‌పుస్తకం అనుసంధానం చేసింది. దీని ద్వారా రైతుకు ఎంత భూమి ఉంది, ఎంత ఎరువు అవసరం పక్కాగా తెలుస్తుంది. ఈ-పాస్ విధానం అమలుతో ఏ రైతు ఎంత ఎరువు కొన్నారో ఇట్టే తెలుస్తుంది. ఈ-పాస్ విధానంతో కేంద్ర సర్వీస్‌కు సమాచారం వెళ్తుంది. ఒకవేళ రైతులు ఎరువులు కొనుగోలు చేస్తే ఇట్టే తెలిసిపోతుంది. నిజమైన రైతులు ఎరువులు కొనుగోలు చేస్తేనే రాయితీ ఎరువుల కంపెనీలకు చేరుతుంది. దీంతో వారు అమ్మకం, ఇతర పన్నులు ఎగ్గొట్టే అవకాశం ఉండదు. అంతేకాకుండా రైతుల భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు ఇస్తారు. వృథా అయ్యే అవకాశం ఉండదు.

జిల్లాకు ఇంకా రాని మిషన్లు..

ఈనెల 31 వరకు అన్ని జిల్లా కేంద్రాల్లో పీఓఎస్ మిషన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ.. ఇంకా జిల్లాకు మిషన్లు రాలేదు. దీంతో అక్రమాలకు ఎలా అడ్డుకట్ట వేసినట్టవుతుందని పలువురు అంటున్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని ఎరువుల దుకాణ దారులందరికీ ఈ-పాస్ విధానంపై అధికారులు శిక్షణ పూర్తి చేశారు. మిషన్లు రావడమే తడుపరి, వెంటనే దుకాణదారులకు అందజేయనున్నారు.

పల్లెల పునర్జీవమే ప్రభుత్వ ధ్యేయం



దత్తప్పగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషోర్

మోత్కూరు (తుంగతుర్తి) : ధ్వంసమైన పల్లెజీవన విధానాన్ని పునర్జీవనం చేసి బలోపేతం చేయడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మోత్కూరు మండలంలోని దత్తప్పగూడెంలో గొర్రెల కాపరులకు 12 యూనిట్ల లబ్ధిదారులకు బుధవారం గొర్రెలను ఎమ్మెల్యే కిషోర్‌కుమార్, కలెక్టర్ అనితారామచంద్రన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లెల్లో కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న నాయిబ్రాహ్మణులకు అధునాతనమైన హెయిర్ సెలూన్స్, రజకులకు ల్యాండ్రీస్, గొర్రెల కాపరులకు గొర్రెల యూనిట్లు, మత్స్యకార్మికులకు చేపల పెంపకం, గీతకార్మికులకు ఈత, ఖర్జూర నందన వనాల పెంపకం పథకాలను సీఎం కేసీఆర్ చేపట్టారన్నారు. కుల, మత వర్గాలకు అతీతంగా సీఎం కేసీఆర్ ప్రతి సమస్యపై క్షుణ్ణంగా అధ్యాయనం చేస్తూ అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేస్తున్నారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే నియోజకవర్గంలో అభివృద్ధి కొనసాగుతుందని తెలిపారు. రెండు దశల్లో గొర్రెల యూనిట్ల పంపిణీ కోసం రూ.5 వేల కోట్లు ప్రభుత్వం వెచ్చించడంతో మూడు సంవత్సరాల కాలంలో 20 వేల కోట్ల ఆదాయం రానుందని వివరించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 80 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీకి ప్రభుత్వం చురుగ్గా ఏర్పాట్లు చేస్తుందని చెప్పారు. కలెక్టర్ అనితారామచంద్రన్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సెల్‌ఫోన్‌ను వినియోగించినట్టే మరుగుదొడ్డిని నిర్మించి వాడుకోవాలని ప్రజలకు సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 7 లక్షల గొర్రెలు ఉన్నాయని, గొర్రెల యూనిట్ పథకంతో మరో 6.50 లక్షలకు గొర్రెలు పెరగనున్నాయని తెలిపారు. గొర్రెల యూనిట్ దుర్వినియోగపర్చితే కేసు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. డీఆర్‌డీఓ వెంకట్రావు మాట్లాడుతూ హరితహారం, ఉపాధిహామీ, ఐకేపీ పనుల్లో జిల్లాలోనే మోత్కూరు మండలం అగ్రగామిలో నిలిచిందన్నారు. సర్పంచ్ మొక్కెర్ల నర్సయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, సింగిల్‌విండో చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎంపీపీ ఓర్సు లక్ష్మి, జెడ్పీటీసీ చింతల వరలక్ష్మి, తహసీల్దార్ జి.దశరథ, ఎంపీడీఓ కె.వెంకటనర్సయ్య, పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.కృష్ణారావు, మండల పశువైద్యాధికారి పి.అశోక్, గొర్రెల సొసైటీ అధ్యక్షుడు ఎలుగు యాదయ్య, ప్రజాప్రతినిధులు నిమ్మల వెంకన్న, జంగ శ్రీను, పొన్నాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జాబ్‌మేళా వాయిదా

రాజాపేట (ఆలేరు) : యాదాద్రి భువనగిరి జిల్లా డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో నేడు ఆలేరు పట్టణంలో నిర్వహించే జాబ్‌మేళా వాయిదాపడినట్టు వెలుగు సీసీ బండి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు కంపెనీల సాయంతో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా నిర్వహించే జాబ్‌మేళా వాయిదా పడిందని త్వరలో నిర్వహించే తేదీ ఉన్నతాధికారులు ప్రకటిస్తారని పేర్కొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

భువనగిరి : విద్యార్థులు ఏకగ్రతతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాల సంఘం జిల్లా అధ్యక్షుడు, ప్రిన్సిపల్ ఎస్‌బీ మల్లేశం, బంజార కీర్తి పురస్కార్ అవార్డు గ్రహీత భిక్షునాయక్ అన్నారు. బుధవారం భువనగిరి పట్టణంలోని ఎఆర్ గార్డెన్‌లో స్థానిక ఎస్ఎస్ఆర్ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఆల్ ది స్టార్స్ పార్టీ-2017 కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి వారు మాట్లాడారు. ఇంటర్మీడియేట్ స్థాయిలో లక్ష్యాన్ని నిర్ణయించుకుని దాన్ని సాధించేవరకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా భిక్షునాయక్ పాడిన పాటలు అలరించాయి. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు శైలజ, మహేశ్వర్, గోద సంపత్‌కుమార్, గాజుల వెంకటేశం, అరుణ, రాజు, నరేందర్‌రెడ్డి, పరుశరాం, మురళి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లను వెంటనే అందజేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రహీంషరీఫ్


సంస్థాన్‌నారాయణపురం : కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌లను వెంటనే అందజేయాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి రహీం షరీఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సంస్థాన్‌నారాయణపురంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి మూడు, నాలుగు సంవత్సరాలు అవుతున్నా మైనార్టీలకు బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వడం లేదన్నారు. మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తానని చెప్పిన కేసీఆర్ అసెంబ్లీలో బిల్లు పాస్ చేయించి పంపడం లేదని, కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మాదగోని జంగయ్యగౌడ్, ఎస్టీ సెల్ నాయకులు మేగావత్ నరేందర్, ఖాజాబాయి, నరేష్, జగదీశ్, జలేందర్‌లు ఉన్నారు.

పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని ఆందోళన



కంపెనీ ఎదుట ఆందోళన చేస్తున్న వంగపల్లి యువకులు, ప్రజలు

యాదగిరిగుట్ట : పర్యావరణానికి ముంపు కలిగిస్తున్న వంగపల్లి పరిధిలోని ఎనాల్డ్ డ్రగ్స్ పరిశ్రమపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామానికి చెందిన ప్రజలు, యువకులు బుధవారం ఆ పరిశ్రమ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి రోజు సాయంత్రం పరిశ్రమ నుంచి దుర్వాసన వస్తుందని, దీంతో రసాయనాలు పర్యావరణంలో కలవడంతో గాలి, నీరు కాలుషితమై ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. అంతేకాకుండా పరిశ్రమ పరిధిలో మొక్కలు నాటకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. స్థానికంగా వ్యవసాయ పంటలు కూడా దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. తక్షణమే పర్యావరణానికి ముంపు కలిగిస్తున్న ఈ పరిశ్రమపై అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బుగ్గ పోచయ్య, కానుగు రాజీవ్, కానుగు లక్ష్మణ్, బండి మహేష్, కొట్టూరి శివశంకర్, తాటిపాముల అశోక్, దయ్యాల భరత్, ఒగ్గు నవీన్, గొంగిడి రాజశేఖర్‌రెడ్డి, జెట్ట నరేష్, బొమ్మగాని భిక్షపతి, దొంత భరత్, మైల పోచయ్య, చిమ్మి మహేశ్, మోహన్, ఆదర్శ్, గణేష్, శ్రీకాంత్, మధు, బాలరాజు, సాయి తదితరులున్నారు.





ఆలేరు : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో నీటి ట్యాంక్‌లను శుభ్రపర్చడం లేదు. దీంతో పలు ట్యాంకుల్లో నాచు పేరుకుపోతుంది. తక్షణమే బ్లీచింగ్ ఫౌడర్ వేసి క్లోరినేషన్ చేయాలని పలువురు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 99485 38525

ఓడీఎఫ్ దిశగా గ్రామాలు

- మండలంలో ఐదు గ్రామాల ఎంపిక
- ప్రణాళిక రూపొందించిన అధికారులు

రాజాపేట : మండలంలోని ఐదు గ్రామాల్లో బహిరంగ మల విసర్జన రహిత (ఓడీఎఫ్) గ్రామాలుగా అడుగులు వేస్తున్నాయి. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఓడీఎఫ్ గ్రామాలుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం మరుగుదొడ్డి నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.12 వేలను రెండు విడుతల్లో అందజేస్తుంది. జిల్లాలో ముందస్తుగా కొన్ని గ్రామాలను ఓడీఎఫ్ గ్రామాలు నిర్ధేశించారు. కాగా అక్టోబర్ రెండు వరకు మండలంలోని బూర్గుపల్లి, నర్సాపురం, దూదివెంకటాపురం, బసంతపురం, పుట్టగూడెం ఐదు గ్రామాలను ఓడీఎఫ్ గ్రామలుగా తీర్చిదిద్దేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. మరుగుదొడ్డ నిర్మాణం కోసం ఐదు గ్రామాలకు సూపర్‌వైజర్లుగా ఐదుగురు మండల స్థాయి అధికారులను, కోఆర్డినేటర్‌గా మరో అధికారిని నియమించారు.

ఐదు గ్రామాల్లో పనులు ఇలా..

సంపూర్ణ మరుగుదొడ్ల నిర్మాణంలో భాగంగా మండలంలో ఎంచుకున్న ఐదు గ్రామాల్లో అక్టోబర్ రెండు వరకు లక్ష్యం చేరాలన్న ఉద్దేశంతో అధికారులు ఉన్నారు. ఇందుకు ఎంచుకున్న ఆయా గ్రామాల్లో పురోగతి సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. బూర్గుపల్లి గ్రామంలో మొత్తం 149 మరుగుదొడ్లు మంజూరు కాగా, 130 పూర్తి అయ్యాయి. ఇంకా 13 పురోగతిలో ఉండగా, 6 మరుగుదొడ్ల పనులు ప్రారంభం కావాల్సి ఉంది. దూదివెంకటాపురంలో మొత్తం 143 కాగా, 62 పూర్తి ఆయ్యాయి. 17 పురోగతిలో ఉన్నాయి. నర్సాపురంలో మొత్తం 110 కాగా, 67 మంజూరయ్యాయి. మంజూరు కావాల్సినవి 43 కాగా, పనులు కొనసాగుతున్నవి 32. పుట్టగూడెంలో మొత్తం 355 కాగా 186 మంజూరయ్యాయి. మంజూరు కావాల్సినవి 169, పూర్తయినవి 30, 71 పనులు పురోగతిలో ఉన్నాయి. బసంతపురంలో మొత్తం 35 కాగా, 22 మంజూరయ్యాయి. మంజూరు కావాల్సి నవి 13 కాగా, 4 పూర్తయ్యాయి. మరో 8 పురోగతిలో ఉన్నాయి.



దూదివెంకటాపురంలో శంకుస్థాపన చేస్తున్న అధికారులు

న్యూస్ బాక్స్

భూసమస్యల పరిశీలన

మోటకొండూర్ : మండల పరిధిలోని భూసమస్యలు పరిష్కారానికి మండల తహసీల్దార్ కృష్ణమూర్తి వివిధ గ్రామాల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోటకొండూర్, చాడ, వర్టూర్ గ్రామ పరిధిలోని రెవెన్యూ సమస్యలు ఫౌతీ, 1బీ రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు కొంతం లక్ష్మీమోహన్‌రెడ్డి, ఏలూరి కవితవెంకటేష్, సుదగాని సత్తమ్మ, ఆర్ఐ యాదగిరి, వీఆర్‌ఓలు అహ్మద్, బాలకృష్ణ, అయిలయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

రాజాపేట : మండంలోని పుట్టగూడెం మదిర గ్రామం కొండేటిచెర్వులో బుధవారం సీసీ రోడ్డు పనులకు గ్రామ సర్పంచ్ ఉప్పరి లావణ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతారెడ్డి ప్రత్యేక నిధులు ఎస్‌డీఎఫ్ కింద రూ.4 లక్షలు, ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5 లక్షలతో గ్రామంలో సీసీరోడ్డు నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఉప్పరి నరేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా 'చెరుకు' జన్మదిన వేడుకలు

మోత్కూరు : ఇంటి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ 56వ జన్మదిన వేడుకలను బుధవారం మోత్కూరు మండల కేంద్రంలోని శ్రీకాంత్‌చారి చౌరస్తాలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సిరిగిరి మస్తాన్, మండల పార్టీ అధ్యక్షుడు పంతుల మహేష్, నాయకులు శాహేరా, బుగ్గ రాములు, చంద్రన్న, దేవస్వామి, తీగల వినోద్, పరమేశ్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రోత్సాహం

అడ్డగూడూరు : రైతుల పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు కల్పిస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం డీఆర్‌డీఏ స్త్రీ నిధి కింద ఏడు పాడి గేదెలను పంపిణీ చేసి మాట్లాడారు. డీఆర్‌డీఏ పీడీ వెంకట్‌రావు, రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణరెడ్డి, జెడ్పీటీసీ వరలక్ష్మి, ఎంపీపీ ఓర్సు లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, హనుమతురావు, ఎంపీడీఓ వెంకటనర్సయ్య ఉన్నారు.

బంగారు తెలంగాణే కేసీఆర్ ధ్యేయం

యాదగిరిగుట్ట : బంగారు తెలంగాణే కేసీఆర్ ధ్యేయమని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, టీఆర్ఎస్ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డిగూడెం, మోటకొండూర్ మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, యువకులు బుధవారం టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. టీఆర్ఎస్‌లో చేరిన వారిలో కురుమ సంఘం అధ్యక్షుడు వడ్డె గౌరయ్య, మగ్గం దానయ్య, వెంకటస్వామి, ప్రవీణ్, రాజు, సత్యం, నర్సింహులు, ఎత్తరి శివప్రసాద్, గండికోట దుర్గయ్య, పల్లపు ఈదులు, శివరాత్రి రాములు ఉన్నారు.



కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న విప్ సునీత

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

ఆత్మకూరు(ఎం) : గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించాలని ఎంపీపీ కాంబోజు భాగ్యశ్రీభానుప్రకాష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి క్రీడాకారుల ఎంపిక కోసం నిర్వహించిన క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గంగపురం మల్లేశం, సర్పంచ్ బీసు చందర్‌గౌడ్, ఎంపీటీసీ దిగోజు నర్సింహచారి, ఎంపీడీఓ గోరింతల అంబబాయి, నాతి రాజు గౌడ్, ఎంఈఓ వనం రాజారామ్ పాల్గొన్నారు. మండలంలో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేయాలని ఎంపీపీ కాంబోజు భాగ్యశ్రీభానుప్రకాష్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈఓపీఆర్‌డి రాములు నాయక్, ఏపీఓ రమేష్, రమణ, శ్రావణ్‌కుమా ర్, గుర్రం నర్సయ్య, ఫరీన్, పద్మ, జయలక్ష్మి, జయమ్మ, అలివేలు, కనకదుర్గ, సర్పంచ్‌లు బొట్టు మల్లమ్మ ఉన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ

ఈత, ఖర్జూర మొక్కలు నాటాలి

మోత్కూరు : గీత పారిశ్రామిక సహకార సంఘం ప్రతి సభ్యుడు 25 ఈత, ఖర్జూర మొక్కలను విధిగా పెంచాలని మోత్కూరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌ఛార్జ్ సీఐ జి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎల్ఎన్ గార్డెన్‌లో మోత్కూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని మోత్కూరు, అడ్డగూడూర్, ఆత్మకూరు, వలిగొండ మండలాల్లోని గీత సొసైటీ చైర్మన్లు, సభ్యులకు ఈత, కర్జూర మొక్కల పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ ఎండి ఫజలొద్దీన్, కానిస్టేబుల్స్ అశోక్, అమరేందర్, అఫ్జల్, రాము, పొన్నగాని జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

సాగునీరు అందించాలి



రాజాపేట : తపాసుపల్లి రిజర్వాయర్ ద్వారా రైతులకు సాగునీరు అందించాలి. వర్షాభావ పరిస్థితులతో రైతులు ప్రతి ఏటా సేద్యం చేసిన పంటలను నీరులేక నష్టపోతున్నారు. తపాసుల్లి రిజర్వాయర్ ద్వారా అందిస్తే వందల ఎకరాలు సాగులోకి వస్తాయి. అంతే కాకుండా రైతులకు, ఎంతో మంది కూలీలకు ఉపాధి దొరికి మేలు జరుగుతుంది.

శ్రీనునాయక్, పుట్టగూడెం తండా

చెరువులు నింపాలి



రాజాపేట : పక్కనే ఉన్న తపాసుపల్లి రిజర్వాయర్ ద్వారా రాజాపేట మండలంలోని చెర్వులు నింపాలి. మండలంలో ఏళ్ల తరబడి రైతులు సాగునీరు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాభావ పరిస్థితులతో చెర్వులు, కుంటలు ఒట్టిపోతున్నాయి. తపాసుపల్లి రిజర్వాయర్‌తో నీరు అందిస్తే బాగుంటుంది.

- కనకయ్య కొంటేటిచెర్వు

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



మన ఆలేరు
సాక్షి
యాదాద్రి భువనగిరి
గురువారం । ఆగస్టు । 31 । 2017

సద్వినియోగం చేసుకోవాలి

మోటకొండూర్ : కేంద్ర ప్రభుత్వం దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి పథకం ద్వారా రూ.125కే విద్యుత్ కనెక్షన్ ఇస్తూ ఉచిత విద్యుత్ మీటర్లు, వైర్లు అందిస్తున్నారని, పేదలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు పీసరి తిరుమలరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బొట్ల శ్రీనివాస్, తండ కృష్ణ, నర్సింహాచారి, గాజుల బాలరాజ్, జంపాల నరేందర్, మల్గ అశోక్, నవీన్, బాల్ధ వెంకటేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాన్ని పునర్నిర్మించాలి

మోటకొండూర్ : మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని పునర్నిర్మించాలని కోరుతూ బుధవారం హనూమాన్ యూత్ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ గొంగిడి సునితమహేందర్‌రెడ్డికి తన నివాసంలో వినతి అందించారు. వినతి అందజేసిన వారిలో ఉప్పలంచి నరేందర్ గుప్త, రేగు చంద్రం, చంద్రశేఖర్, ఉప్పలయ్య, శివకుమార్, ఉపేందర్, కాంబోజు పరుశరాములు, నర్సింహులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు చేనేతల వినతి

మోటకొండూర్ : మండల కేంద్రానికి చెందిన చేనేత పద్మశాలి సంఘం నాయకులు ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి గుట్టలోని ఆమె నివాసంలో బుధవారం నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని వినతి అందించారు. వినతి అందించిన వారిలో చేనేత పద్మశాలి సంఘం అధ్యక్షుడు దేవసాని ఎల్లప్ప, బొజ్జ శంకర్, సిద్దులు ప్రభాకర్, వంగ అశోక్, గుండేటి చంద్రయ్య, నందాల స్వామి, నర్సింహ, రామస్వామి, బోగ రమేష్ ఉన్నారు.

వినతిపత్రం అందజేత

యాదగిరిగుట్ట : పట్టణంలోని చిరు వ్యాపారులు, తోపుడుబండ్ల కార్మికులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ముద్ర పథకంలో రుణ సౌకర్యం కల్పించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ శ్రీధర్ గోపికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సీస శ్రీనివాస్ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా పట్టణంలో పూలు, పండ్లు, మిర్చి బండ్లతో పాటు తోపుడు బండ్లు నడుపుతూ జీవనం సాగిస్తున్న కార్మికులకు ముద్ర పథకం ద్వారా రుణాలు అందించి ఆర్థికంగా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు కానుగంటి నర్సింగ్‌రావు, యూనియన్ అధ్యక్షుడు మేడ అయిలయ్య, నాయకులు బీమనపల్లి లక్ష్మీనారాయణ, గాజుల సత్యనారాయణ, యాకరి మైసమ్మ, గుండ్లపల్లి సుశీల, కానుగు హరినాథ్, గుజ్జ నర్సింహ, రమేష్, లక్ష్మి ఉన్నారు.

రెడ్ క్రాస్ సంస్థ కార్డుల పంపిణీ

ఆత్మకూరు(ఎం) : ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో సభ్యులకు మండల కేంద్రంలో బుధవారం గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ నాయకులు పి.పూర్ణచందర్‌రాజు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పలువురు ఆదరణను చూరగొంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పి.హేమలత, ఎస్.ఎల్లారెడ్డి, అజీమొద్దీన్, శ్రీశైలం, ఎ.మహేష్, హరినాథ్ పాల్గొన్నారు.

పార్వతీ పుత్రుడికి పూజలు







యాదగిరిగుట్ట : పూజలు చేస్తున్న భక్తులు, ఆత్మకూరు(ఎం)లో.. మోటకొండూర్‌లో..

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

రాజాపేట : మండల కేంద్రానికి చెందిన కైర్‌ఉన్నీసా బేగంకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు కింద రూ.11 వేలు మంజూరయ్యాయి. కాగా బుధవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతారెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోరుకొప్పుల వెంకటేశ్‌గౌడ్, ఎంపీటీసీ ఎర్రగోకుల కృష్ణ, బిల్ల శ్రీను, శ్రీనివాస్, పెంట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : సీఎం రిలీఫ్ పండ్ నిరుపేదలను ఆదుకుంటున్నట్టు ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన కొమిరెల్లి మాధవరెడ్డికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.60 వేల చెక్కును అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ దేవరపెల్లి ప్రవీణ్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.



రాజాపేట : చెక్కు అందజేస్తున్న విప్ సునీత

'చలో కలెక్టరేట్'ను విజయవంతం చేయాలి

యాదగిరిగుట్ట : మదర్ డెయిరీ పాల ధరలను పెంచాలని కోరుతూ గురువారం భువనగిరిలోని మదర్‌డెయిరీ చిల్లింగ్ సెంటర్ నుంచి ప్రారంభమయ్యే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సైదాపురం పాల సంఘం చైర్మన్ బీర్ల అయిలయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం విజయ పాల డెయిరీకి ధరను పెంచినట్టుగానే మదర్‌డెయిరీకి రూ.4 పెంచాలని కోరారు.

రాజాపేట : విజయ డెయిరీకి చెల్లిస్తున్న విధంగానే మదర్ డెయిరీ పాలకు రూ.4 చెల్లించాలని కోరుతూ గురువారం కలెక్టరేట్ వద్ద పాల సంఘం చైర్మన్లు నిర్వహిస్తున్న ధర్నాను విజయవంతం చేయాలని చైర్మన్ గొల్లపల్లి రాంరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పాల సంఘం చై ర్మన్ల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్లు ఎడ్ల రామచంద్రారెడ్డి, అంజిరెడ్డి, నర్సింగరావు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : ఈనెల 31న జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన పాల ఉత్పత్తిదారుల పాదయాత్రను జయప్రదం చేయాలని ఆత్మకూరు(ఎం) మండల పాల సంఘం చైర్మన్ జెన్నాయికోడె నాగేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సామూహిక సెలవుకు మద్దతు

రాజాపేట : సీపీఎస్ (కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం) రద్దు సామూహిక సెలవుకు పీఆర్‌టీయూ టీఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని పీఆర్‌టీయు టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎలిమినేటి రవిందర్, బల్ల ఉపేందర్ రావులు అన్నారు. బుధవారం రాజాపేటలో సంఘం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పాకాల కిష్టఫర్, వెంకట్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, మాధవరెడ్డి, రవీందర్ నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్, బాలరాజు ఉన్నారు.

అడ్డగూడూరు : సీపీఎస్ రద్దు కోసం సెప్టెంబర్ 1న తలపెట్టిన సామూహిక సెలవు కార్యక్రమంలో భాగంగా బుధవారం రెవెన్యూ ఉద్యోగులు తహసీల్దార్ జ్యోతికి సెలవు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో బి.సైదులు, శివాజీ, వంశీకృష్ణరెడ్డి, సత్యనారాయణ, వెంకటేశ్, సత్యనారాయణ, నర్సిరెడ్డి, రాములు, బలరామ్ పాల్గొన్నారు.

మోటకొండూర్ : సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1న కలెక్టరేట్ ధర్నాకు మద్దతుగా సామూహిక సెలవు దరఖాస్తును బుధవారం ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డికి అందించారు. సెలవు దరఖాస్తు అందించినవారిలో స్వప్న, వినోద్‌కుమార్‌గౌడ్, రమాదేవి, పూర్ణచందర్, విశ్వరూపం, సుబ్రమణ్యం ఉన్నారు.

సమయానికి బస్సులు నడపాలి

యాదగిరిగుట్ట : మండలంలోని చిన్నకందుకూర్ గ్రామానికి సకాలంలో బస్సులు నడపాలని కోరుతూ విద్యార్థులు బుధవారం యాదగిరిగుట ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ చిన్నకందుకూర్ స్టేజీ వద్ద జనగాం, ఆలేరు నుంచి వచ్చే బస్సులు నిలపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు జాతీయ రహదారిపై బైఠాయించారు. అనంతరం డిపో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ధర్నాలో వినయ్‌కుమార్, భరత్ కుమార్, శివకుమార్, ప్రవీణ్‌కుమార్, విష్ణు ఉన్నారు.

మోత్కూరు : మోత్కూరు ఆర్టీసి బస్టాండ్‌లో బస్‌పాస్ కౌంటర్ ఏర్పాటు చేయాలని పలుమార్లు కోరినప్పటికీ గుట్ట డిపో మేనేజర్ కిషన్‌రావు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందుకు నిరసనగా బుధవారం మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహం చౌరస్తాలో విద్యార్థులతో రాస్తారోకోను బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి బుర్ర శ్రీనివాస్‌గౌడ్, ఆ సంఘం నాయకులు కారుపోతుల వెంకన్న, దామరోజు లింగాచారి, ఎండి.సమీర్, కోల దినేష్, వినయ్, సాగర్, సంధ్య, సరస్వతి, అఖిల, అనిత తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

దరఖాస్తు చేసుకోవాలి

మోత్కూరు : మోత్కూరు, అడ్డగూడూర్ మండలాల రైతులు 2017-18 ఆర్థిక సంవత్సరానికి డ్రిప్, స్ప్రింకర్లు పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల ఉద్యాన విస్తర్ణ అధికారి అర్రూర్ నర్సింహ ఒక ప్రకటనలో తెలిపారు. అడ్డగూడూర్ మండలానికి డ్రిప్ 50 యూనిట్లు, స్ప్రింకర్లు 30 యూనిట్లు, మోత్కూరు మండలానికి డ్రిప్ 70 యూనిట్లు, స్ప్రింకర్లు 50 యూనిట్ల కోసం కొత్తగా పండ్ల తోటల సాగుచేస్తున్న రైతులు ఉద్యానశాఖకు మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి

రాజాపేట : జానపద నృత్య పోటీల్లో రాజాపేట బాలుర ఉన్నత పాఠశాలకు జిల్లాస్థాయి ద్వితీయ బహుమతి లభించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బూర్గు మహేదర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భువనగిరిలోని బచ్‌పన్ పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి జానపద నృత్య పోటీల్లో రాజాపేట బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు హరితహారంపై నిర్వహించిన నృత్యానికి ద్వితీయ బహుమతి అందుకున్నారని పేర్కొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

రాజాపేట : సెప్టెంబర్ 4న బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నా కరపత్రాలను బుధవారం ఆ పార్టీ నాయకులు విడుదల చేశారు. తపాసుపల్లి ద్వారా గొలుసుకట్టు చెర్వులు నింపి సాగునీరు అందించాలని, గంధమల్ల ప్రాజెక్టు భూనిర్వాసితులకు న్యాయం చేయాలని, మండల కేంద్రలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని, రాజాపేట రాజకోటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతూ మహాధర్నా కార్యక్రమం చేపట్టినట్టు మండల పార్టీ అధ్యక్షుడు కాయితి బాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఊట్కూరి అశోక్‌గౌడ్‌లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బిల్లకుదురు బాలయ్య, కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి, గౌవ్వల సిద్దేశ్వర్, దాచపల్లి రాజు, చింతం వెంకటేశ్, లక్ష్మణ్, సంపత్, సాయి, బీరయ్య పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



అశ్వినీకుమార్
అంశం : సీజనల్ వ్యాధులు
మండల వైద్యాధికారి



రాజాపేట :

ప్రశ్న : సీజన్‌ల్ వ్యాధులు అంటే ఏమిటి? ఎన్ని రకాలు?

జవాబు : వర్షాకాలం ప్రారంభం నుంచి వచ్చేవి సీజనల్ వ్యాధులు. అవి మలేరియా, టైఫాయిడ్, డెంగీ, డయేరియా, మెదడు వాపు

ప్రశ్న : సీజనల్ వ్యాధులు ఎలా వ్యాపిస్తాయి.

జవాబు : సీజన్ వ్యాధులు ఎక్కువగా దోమలు, కలుషిత నీరుతో సంక్రమిస్తాయి.

ప్రశ్న : ఈ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి ?

జవాబు : సీజన్ వ్యాధులు సంక్రమించకుండా ఉండడానికి ప్రధానంగా దోమల నివారణకు ఇళ్ల పరిసర ప్రాంతాల్లో మురుగు నీరు నిలువ లేకుండా చూడాలి. దోమ తెరలు వాడాలి. తాగు నీటిని కాచి చల్లార్చుకుని తాగాలి.

ప్రశ్న : సీజనల్ వ్యాధులకు అవసరం అయ్యే మందులు ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయా ?

జవాబు : సీజనల్ వ్యాధులు మలేరియా, డయేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు మందులు అందుబాటులో ఉన్నాయి.

ప్రశ్న : డెంగీ వ్యాధిని ఎలా గుర్తించాలి ?

జవాబు : వరుసగా మూడు రోజులకు మించి జ్వరం, తీవ్రమైన తలనొప్పి, చలి వంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్‌ను సంప్రదించాలి.

హలో సాక్షి..

చౌటుప్పల్ 9553035300


సంస్థాన్ నారాయణపురం 9705346241

రామన్నపేట 9705346244

సాక్షి యాదాద్రి భువనగిరి

గురువారం | ఆగస్టు | 31 | 2017

మన చౌటుప్పల్



రోడ్డు ఇలా.. ప్రయాణమెలా..?



రైల్వేస్టేషన్ వెళ్లే దారిలో నిలిచిన వర్షపు నీరు



కంకర తేలిన ప్రదేశం



కోతకు గురైన రైల్వేస్టేషన్ రోడ్డు

రామన్నపేట : మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ రోడ్డు పరిస్థితి అధ్వానంగా మారింది. రోడ్డుపై ఎక్కడికక్కడ గుంతలు పడి వర్షపు నీరు నిలుస్తోంది. రోడ్డు పలుచోట్ల కోతకు గురై కంకర తేలింది. రైల్వేస్టేషన్‌తో పాటు, వివిధ కాలనీలకు వెళ్లే ప్రజలు వర్షాకాలం ప్రారంభం నుంచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను పరిష్కరించాలని ప్రజా ప్రతినిధులు, అధికారులను కోరినా వారు పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

● మరమ్మతులు చేయరూ..!





చౌటుప్పల్ నుంచి నారాయణపురం వెళ్లే మార్గంలో తంగడపల్లి వద్ద ముత్యాలమ్మ దేవాలయం ఎదుట రోడ్డు గుంతలమయంగా మారింది. వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. గుంతలను పూడ్చి మరమ్మతులు చేయాలి.

ఫొటో పంపిన వారు : శ్రీపతి వేణు, తంగడపల్లి

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 97053 46241

ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీపీ ఎల్లమ్మ

రామన్నపేట : ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఎంపీపీ కక్కిరేణి ఎల్లమ్మ, జెడ్పీటీసీ జినుకల వసంతలు సూచించారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఓడీఎఫ్ అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం స్వచ్ఛ భారత్ కింద రూ. 12 వేల ఆర్థిక సాయం చేస్తుందన్నారు. ఉత్తటూరు గ్రామాన్ని త్వరలోనే బహిరంగ విసర్జన లేని గ్రామంగా ప్రకటించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీడీఓ కె.జానకీరెడ్డి, ఈఓపీఆర్డీ పి.శ్రీరాములు, ఏపీఓ ఈశ్వర్, ఏపీఎం అంజయ్య వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వెలుగు సీసీలు, వీబీకేలు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

బీటీ రోడ్డు వేయాలి



రామన్నపేట : జనంపల్లి – ఉత్తటూరు గ్రామాల మధ్య కొంత భాగంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద మెటల్‌రోడ్డు వేశారు. మిగిలిన భాగంలో మట్టి రోడ్డు ఉంది. ఇది వర్షాలకు బాగా దెబ్బతినడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. బీటీ వేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలి

– నక్క రామనర్సయ్య, జనంపల్లి

లైట్లు వెలగడం లేదు



చౌటుప్పల్ : మండలంలోని లక్కారంలో జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న హైమాస్ట్ లైట్లు వెలగడం లేదు. చాలా రోజులు అవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. లైట్లు లేకపోవడంతో సర్వీసు రోడ్డుపై చిమ్మ చీకట్లు కమ్ముకుంటున్నాయి. తక్షణమే మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరించాలి.

– పాశం రఘుపతి, లక్కారం

న్యూస్ బాక్స్

పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయం

సంస్థాన్‌నారాయణపురం : పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు కృషి చేయడం అభినందనీయమని ఎంఈఓ జి.వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని గుజ్జ ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన చాడ ఎట్టయ్య ఆర్థిక సాయంతో బుధవారం విద్యార్థులకు టై, బెల్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఆర్.నర్సింహ, ఎస్ఎంసీ చైర్మన్ భాస్కర్, ఉపాధ్యాయులు దేవేందర్, సుదర్శన్, చాడ లక్ష్మణ్, శ్రీపతి రాంరెడ్డి, లింగస్వామి, శ్రవణ్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

చౌటుప్పల్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎక్సైజ్ శాఖ రామన్నపేట సీఐ నాగలత సూచించారు. హరితహారంలో భాగంగా మండలంలోని జైకేసారాలంలో బుధవారం ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కనూ పరిరక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ కృష్ణయ్య, గీత కార్మిక నాయకులు మల్లయ్య, మనోహర్, విష్ణు, భిక్షపతి ఉన్నారు.

టీకాలు వేయించుకోవాలి

చౌటుప్పల్ : విద్యార్థులంతా రుబెల్లా, మీజిల్స్ టీకాలు వేయించుకోవాలని తంగడపల్లి సర్పంచ్ ముటుకుల్లోజు దయాకరాచారి తెలిపారు. బుధవారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టీకాలు శేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు భాగ్యమ్మ, ఎస్ఎంసీ చైర్మన్ సూరిబాబు, ఉపాధ్యాయులు రజిత, మోహన్‌రెడ్డి, శ్రీదేవి, స్వరూప, ప్రసన్నరాణి తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

రామన్నపేట : పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జి.రామారావు, డీటీఎఫ్ మండల అధ్యక్షుడు పి.మేఘరాజులు కోరారు. సెప్టెంబర్ 1న నిర్వహించే సామూహిక సెలవు, ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్‌ను బుధవారం వారు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షకార్యదర్శులు బూరుగు అజయ్, ఎస్.అనిల్‌కుమార్, డి.శ్రీరాములు, ఆర్.రామలింగయ్య, కె.మల్లేశం, ఇ.జయలక్ష్మి, జగదీశ్వర్, రమేష్ పాల్గొన్నారు.

గొర్రెలతో ఆర్థికాభివృద్ధి సాధించాలి

చౌటుప్పల్ : గొర్రెలతో ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సూచించారు. మండలంలోని అంకిరెడ్డిగూడెంలో పది మంది లబ్ధిదారులకు బుధవారం ఆయన గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తిదారులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతోనే ప్రభుత్వం వినూత్న పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, సర్పంచ్ సుర్వి మల్లేష్, నాయకులు గుండె బోయిన అయోధ్య, వెంకటేశ్, లబ్ధిదారులు వెంకటేశ్, బాలరాజు, శ్రీనివాస్, దశరథ, చంద్రమ్మ, మల్లేష్, చంద్రయ్య పాల్గొన్నారు.

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



లై : అంజిరెడ్డి
11.00, 2.00, 6.00, 9.00
అర్జున్ రెడ్డి : శ్రీనివాస :
11.15, 2.15, 6.15, 9.15

లక్ష్యాన్ని చేరుకోవాలి

సంస్థాన్‌నారాయణపురం : వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో వంద శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని ఎంపీడీఓ సరస్వతి సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత మరుగుదొడ్లు లేకపోవడం వల్ల ప్రజలకు కలిగే వ్యాధులు, నష్టాలను వివరించారు. ప్రతి ఒక్క కుటుంబానికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించేందుకు అవకాశం కల్పించబడుతుందన్నారు. సదస్సులో ఏపీఓ వెంకన్న, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

వినాయకుడికి ప్రత్యేక పూజలు





చౌటుప్పల్ : అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, సీఐ



హోమం నిర్వహిస్తున్న భక్తులు



రామన్నపేట : సిరిపురం చేనేత సహకార సంఘంలో...



శివాలయంలో...



పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

సీఎం సహాయనిధి చెక్కు అందజేత



రామన్నపేటలో చెక్కును అందజేస్తున్న సర్పంచ్ మల్లేశం

రామన్నపేట : ఇటీవల మృతి చెందిన మండలంలోని జనంపల్లికి చెందిన పాపని రామ్మూర్తి కుటుంబానికి సీఎం ఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ. 39 వేల చెక్కును బుధవారం సర్పంచ్ పోచబోయిన మల్లేశం, ఎంపీటీసీ బండ పద్మలు అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సింగం పద్మ, నాయకులు బండ దామోదర్‌రెడ్డి, రేఖ యాదయ్య, సింగం రోశయ్య, వంగాల యాదయ్య, మేడబోయిన ఉపేందర్, సొప్పరి ఎల్లయ్య, మేడబోయిన కృష్ణ తదితరులు ఉన్నారు.

సంస్థాన్‌నారాయణపురం : మండల కేంద్రానికి చెందిన బద్దం జంగయ్యకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ.53 వేల చెక్కును బుధవారం టీఆర్‌ఎస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏర్పుల అంజమ్మ, ఎంపీటీసీ వడ్డెపల్లి గోపమ్మ, రాములు, భిక్షం, కృష్ణ, గోపాల్‌రెడ్డి, చందర్, నర్సింహ, రాజు, ప్రభాకర్, బుగ్గరాములు, శ్రీశైలం పాల్గొన్నారు.

సామూహిక సెలవు పత్రాల అందజేత



సెలవు పత్రాలు అందజేస్తున్న అధ్యాపకులు

రామన్నపేట : సీపీఎస్ విధానం అమల్లోకి వచ్చిన సెప్టెంబర్ 1ని చీకటి రోజుగా భావిస్తూ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన అధ్యాపకులు బుధవారం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.భానుప్రసాద్‌కు సామూహిక సెలవు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్‌సీపీఎస్‌ఈఏ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి చింతల రాకేష్‌భవానీ మాట్లాడుతూ సీపీఎస్ వల్ల ఉద్యోగ విరమణ అనంతరం గ్రాట్యుటీ, పెన్షన్, ఫ్యామిలీ పెన్షన్, డెత్ గ్రాట్యుటీ వంటి ఆర్థిక ప్రయోజనాలు అందడం లేదన్నారు. సెలవు పత్రాలను అందజేసిన వారిలో భాస్కర్, సాలయ్య, రామారావు, రవికుమార్, నరేందర్, శ్రీహరిరెడ్డి, రేవతి, ఎజికిల్, ప్రదీప్, షరీఫ్ ఉన్నారు.

చౌటుప్పల్ : సామూహిక సమ్మె కోసం మండలంలోని తంగడపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల బుధవారం మూకుమ్మడి సెలవులు కోరుతూ ప్రధానోపాధ్యాయుడిగి సెలవు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.శ్రీనివాస్, శ్వేత, రమేష్, రవీందర్, సత్తయ్య, మోహన్‌రావు, సాంబశివరావు, కృష్ణారెడ్డి, రామేశ్వరి, మాధవి, మురళీమోహన్, మంజుల, శశికళ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో...

Zone Guide

పీఆర్‌టీయూ మండల కార్యవర్గం ఎన్నిక



అధ్యక్షుడు ఎ.భద్రయ్య



ప్రధాన కార్యదర్శి విజయవెంకన్న

రామన్నపేట : పీఆర్‌టీయూ(టీఎస్) మండల కార్యవర్గాన్ని బుధవారం స్థానికంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎ.రవీందర్, బి. ఉపేందర్‌రావులు తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా బొడ్డుపల్లి రాములు, అధ్యక్షుడిగా ఎ.భద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా కోట విజయ వెంకన్న, అసోసియేట్ అధ్యక్షుడిగా పి.సోమనాథం, కార్యదర్శిగా ఎస్. సంతోష్, మహిళా ఉపాధ్యక్షురాలిగా ఆర్.స్వరూపారాణి, మహిళా కార్యదర్శిగా డి.రత్నలు ఎన్నికయ్యారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



ఆందోళన చేస్తున్న బీజేపీ కార్యకర్తలు

రామన్నపేట : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నకిరేకంటి మొగులయ్య, కార్యదర్శి కన్నెకంటి వెంకటేశ్వరాచారిలు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం బీజేపీ కార్యకర్తలు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల్లో మాదిరిగా సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలని కోరారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గర్దాసు సురేష్, నాయకులు బట్టె కృష్ణమూర్తి, కొమ్ము యాదయ్య, ఏలూరి రవి, కట్కూరి భిక్షపతి, గురుగు సైదులు, మేడి స్వామి, వీర శ్రీను, నకిరేకంటి సుదర్శన్, బైరబోయిన రమేష్, వెలకుర్తి నాగరాజు, ఎదుగాని రాజు, చిన్నపాక స్వామి పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



దబ్బటి కృష్ణగౌడ్
అంశం : రెవెన్యూ
వీఆర్‌ఓ



చౌటుప్పల్ :

ప్రశ్న : మీ రెవెన్యూ పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి ?
జవాబు : కొయ్యలగూడెం, దేవలమ్మనాగారం, ఎల్లంబావి, జ్యోతినగర్ గ్రామాలు ఉన్నాయి.
ప్రశ్న : మొత్తం ఎన్ని ఎకరాల భూమి ఉంది ?
జవాబు : రెవెన్యూ పరిధిలో 3,857 ఎకరాల భూమి ఉంది.
ప్రశ్న : భూదాన్, వక్ఫ్ భూములు ఉన్నాయా ?
జవాబు : మా పరిధిలో భూదాన్ భూమి 10.33, వక్ఫ్ భూమి 429.23 ఎకరాలు ఉంది.
ప్రశ్న : భూములు అన్యాక్రాంతం అవుతున్నాయా ? అక్రమ వెంచర్లు ఉన్నాయా ?
జవాబు : అలాంటిదేమీ లేదు. అక్రమ వెంచర్లు లేవు.
ప్రశ్న : ఫౌతీ ఎన్ని రోజుల్లో చేస్తున్నారు ?
జవాబు : 10 రోజుల్లో ఫౌతీ జారీ చేస్తున్నాం.
ప్రశ్న : భూముల సర్వే ప్రారంభమయ్యిందా ?
జవాబు : ఇంకా లేదు. కానీ ఫౌతీ, రికార్డుల చేర్పులు, మార్పులు జరుగుతున్నాయి.